DATE: 22-02-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 239

పేజీలు - 10
వెల: రూ 5/-

మంగళవారం 22 ఫిబ్రవరి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



రాజీవ్ రహదారిని నేషనల్ హైవే చేయాలి కిషన్‌రెడ్డికి వినోద్‌కుమార్ లేఖ 2లో



మార్చి 4నుంచి యాదాద్రి బ్రహ్మోత్సవాలు 2లో

ఏపీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి

# హఠాన్మరణం

## గుండెపోటు రావడంతో అపోలోకు తరలింపు

- అప్పటికే పరిస్థితి విషమించి గుండెపోటుతో మృతి
- నివాళి అర్పించిన పలువురు నేతలు
- నెల్లూరుకు తరలింపు.. అక్కడే అంత్యక్రియలు
- మంత్రి గౌతమ్‌రెడ్డి మృతికి నేతల దిగ్భ్రాంతి
- యువనేతను కోల్పోవడం పట్ల వెంకయ్య తీవ్ర విచారం
- మేకపాటి మృతి తీరని లోటన్న గవర్నర్, సిఎం జగన్
- సంతాపం ప్రకటించిన టీడీపీ అధినేత చంద్రబాబు
- మేకపాటి భౌతిక కాయం వద్ద కేటీఆర్ నివాళి





**హైదరాబాద్,ఫిబ్రవరి21:** నిన్న మొన్నటి వరకు ఉత్సాహంగా దుబాయ్‌లో పెట్టుబడుల కోసం జరిగిన సమ్మిట్‌లో పాల్గొని..హైదరాబాద్‌కు వచ్చిన ఎపికి చెందిన యువమంత్రి గౌతమ్‌రెడ్డి అంతలోనే హఠాన్మరణం చెంది అందరినీ విషాదంలో ముంచారు. నిజంగా నమ్మశక్యం కానీ ఈ వార్త ముమ్మాటికీ నిజం. దుబాయ్ నుంచి ఆవివారమే హైదరాబాద్ చేరుకున్న ఐటి, పరిశ్రమల శాఖమంత్రి మేకపాటి గౌతం రెడ్డి.. సోమవారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆస్పత్రికి తీసుకుని వెళ్లినా లాభం లేకుండా పోయింది. ఉదయం గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చేరిన ఆయన.. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కాగా ఆస్పత్రికి

- మిగతా 5లో



బంగారు తెలంగాణ లా..

# బంగారు భారతదేశం

- అమెరికాను మించి భారతదేశ అభివృద్ధి
- మనం అమెరికాకుకాదు.. వాళ్లే మన దగ్గరకు రావాలి
- జాతీయ రాజకీయాల్లో క్రియాశీలం అవుతున్నాం
- కొట్లాడి సాధించిన తెలంగాణను కష్టపడి అభివృద్ధి చేశాం
- రైతుబంధు,రైతుబీమాపై మహా సిఎం ఆరా తీసాడు
- కాళేశ్వరం నీటి ఎత్తిపోతలతో సంగమేశ్వరకు ప్రాణం
- నారాయణ్‌ఖేడ్ సభలో సీఎం కేసీఆర్ వెల్లడి

**సంగారెడ్డి,ఫిబ్రవరి21:** బంగారు తెలంగాణ లాగానే బంగారు భారతదేశాన్ని తయారు చేసుకునేందుకు జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషించబోతున్నామని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. అమెరికాను మించి భారతదేశాన్ని అద్భుతంగా అభివృద్ది చేసుకోవచ్చున్నారు. జిల్లాలోని నారాయణ్‌ఖేడ్ బహిరంగ సభలో ప్రసంగించిన సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణను ఎలా తయారు చేసుకున్నామో.. బంగారు భారతదేశాన్ని కూడా తయారు చేసుకుందామన్నారు. నారాయణ్‌ఖేడ్‌లో సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. జాతీయ రాజకీయాల్లో కూడా క్రియాశీల పాత్ర పోషిస్తానని తెలిపారు. తాను జాతీయ రాజకీయాల్లో కూడా పోయి మాట్లాడుతున్నా. పని చేస్తా ఉన్నా. పోదామా మారి.. జాతీయ రాజకీయాల్లోకి. ఢిల్లీ దాక కొట్లాడుదామా అని ప్రశ్నించారు.

- మిగతా 2లో

కాంగ్రెస్ లేకుండా

# ఫ్రంట్ ఉండదు

## సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు



**ముంబై,ఫిబ్రవరి21:** కాంగ్రెస్ లేకుండా పొలిటికల్ ఫ్రంట్ ఉంటుందని ఎప్పుడూ చెప్పలేదని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ బాంబ్ పేల్చారు. మమతా బెనర్జీకి కూడా కాంగ్రెస్‌తో కలిసే ఫ్రంట్ ఉండాలని చెప్పామన్నారు. తొలి నుంచీ శివసేన వైఖరి ఇదేనని ఆయన స్పష్టం చేశారు. అందర్నీ కలుపుకుని వెళ్లే సమర్థత తెలంగాణ సీఎం కేసీఆర్‌కు ఉందని రౌత్ చెప్పారు. దేశానికి కొత్త అజెండా, దార్శనికత అవసరమని ఉద్ధవ్, పవార్‌లతో భేటీ సందర్భంగా కేసీఆర్ చెప్పారు.

- మిగతా 2లో

దాణా కుంభకోణంలో లాలూకు

# ఐదేళ్ల జైలు

ఐదేళ్ల జైలుతో పాటు 60 లక్షల జరిమానా విధింపు

## శిక్ష ఖరారు చేసిన రాంచీ సీబీఐ కోర్టు

**రాంచీ,ఫిబ్రవరి21:** దాణా కుంభకోణంలో దోషిగా తేలిన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు రాంచీ సీబీఐ కోర్టు శిక్ష ఖరారు చేసింది. ఈ కేసులో ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో పాటు రూ. 60 లక్షల రూపాయల జరిమానా విధించింది. ఫిబ్రవరి 15న కోర్టు దాణా కుంభకోణం ఐదో కేసులో లాలూను దోషిగా తేల్చింది. ఆయన బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దొరాండా ట్రెజరీ నుంచి రూ.139.5కోట్లు అక్రమంగా విత్ డ్రా చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ జరిపిన సీబీఐ కోర్టు.. సాక్ష్యాధారాలు పరిశీలించిన



- మిగతా 2లో

తెరాస జాతీయ నాయకురాలిగా

# కవిత

## దేశ రాజకీయాల్లో ప్రధాన పాత్ర


- జాతీయస్థాయిలో మహిళా నాయకురాలిగా కవిత ప్రస్తానం
- హిందూ ముస్లిం వర్గాలలో గుర్తింపుకు కృషి
- డిఎంకె దారిలో తెరాస నడుస్తుందా ?

**జగిత్యాల (ప్రజామంటలు):** దేశ రాజకీయాలలో చక్రం తిప్పడాకి, మతత్వ, నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా, ప్రాంతీయ పార్టీలన్నుంటి కూడగట్టడాకి కెసిఆర్ మల్లోయి తన ప్రయత్నాలు ప్రారంభించాడు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీల ఉకినే ప్రశ్నార్ధకంగా చేసిన తెరాస అధినేత, రాష్ట్రంలో ఇక తనకు ఎదురులేదు గ్రహించియడమే కాకుండా, దేశంలో అన్నీ ప్రాంతాలకు సామాన్యాయం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రతి పక్ష ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు అన్యాయం చేస్తూ, నిధుల విడుదలలో సవతితల్లి ప్రేమను చూపుతుంది మొదటి నుండి విమర్శిస్తున్నారు. సమాఖ్య స్ఫూర్తి కాలరాచి, రాజ్యాంగంలో మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే కార్యక్రమంలో మొదటి అడుగుగా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే తో, ఎన్ సి పి అధినేత శరధ్ పవార్ తో సమావేశమయ్యారు. తరువాతి కాలంలో మిగతా ప్రతిపక్ష ముఖ్య మంత్రులను కూడా కలవనున్నారు తెలుస్తుంది. ఈ క్రమంలో తెలంగాణలో



- మిగతా 5లో

## ప్రజానాడి





# కోల్‌స్కామ్‌పై మోసీ సర్కార్ మౌనం

- 50వేల కోట్ల దోపిడీని పట్టించుకోని కేంద్రం
- కేసీఆర్ అవినీతి వెనక సిఎండి శ్రీధర్ చర్యలు
- మోడీని బలోపేతం చేసే దిశగా కేసీఆర్ నిర్ణయాలు
- కేసీఆర్ అవినీతిపై మోడీ సైలెంట్ వెనక కారణమిదేనా
- జగ్గారెడ్డికి తామంతా అండగా ఉంటామన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి21:** రాష్ట్రంలో జరుగుతున్న కోల్ స్కాంపై మోడీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటోందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తాను ప్రధానికి.. కోల్ ఇండియాకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. డీవోపీటీ నిబంధన



లకు విరుద్ధంగా శ్రీధర్ ని సీఎండీగా కొనసాగిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. 50 వేల కోట్ల దోపిడీకి పాల్పడుతోందదని, ప్రధాని, కోల్ సెక్రెటరీలకు ఫిర్యాదు చేసిని పట్టించుకోవడం లేదన్నారు. ప్రధానికీ, కేసీఆర్‌కీ ఎంత అనుబంధం ఉందో దీనిని

- మిగతా 2లో

## కాంగ్రెస్ లేకుండా
# ఫ్రంట్ ఉండదు

మొదటిపేజీ తరువాయి..

బీజేపీయేతర ఫ్రంట్ కోసం కేసీఆర్ చేస్తున్న పోరాటాన్ని వాళ్లు కూడా అభినందించారు. అయితే తెలంగాణలో టీఆర్ఎస్- కాంగ్రెస్ మధ్య పొలిటికల్ రేస్ కొనసాగుతోంది. రెండు పార్టీల టార్గెట్ అసెంబ్లీలో అధికారమే. కానీ జాతీయ స్థాయిలో మాత్రం ఇవే రెండు పక్షాలు కలిసి పనిచేయగలవా? రాష్ట్రంలో కుస్తీ పడుతూ... ఢిల్లీలో దోస్తీ చేయడం అంత ఈజీ కాదని పరిశీలకులంటున్నారు. మరి ఈ విషయంలో కేసీఆర్ ఎలాంటి వ్యూహం అమలుచేస్తారో చూడాలంటున్నారు. సంజయ్ రౌత్ వ్యాఖ్యల నేపథ్యంలో ఇప్పుడు కాంగ్రెస్‌ను కెసిఆర్ ఎలా డీల్ చేస్తారన్నది కూడా ముఖ్యంగా మారింది.



## బంగారు తెలంగాణ లా..
# బంగారు భారతదేశం

మొదటిపేజీ తరువాయి..

భారతదేశాన్ని బాగు చేద్దామా. ఎట్ల తెలంగాణను బాగు చేసుకున్నామో.. అదే పద్ధతిలో భారతదేశ రాజకీయాల్లో కూడా ప్రముఖ పాత్ర పోషించాలి. తప్పకుండా ఈ దేశాన్ని అమెరికా కంటే గొప్ప దేశంగా తయారు చేయాలని అన్నారు. మనం అమెరికా పోవడం కాదు.. ఇతర దేశాలే వీసాలు తీసుకొని మన దేశానికి వచ్చే పరిస్థితి చేసేంత గొప్ప సంపద, వనరులు, యువశక్తి ఈ దేశంలో ఉన్నది. కాబట్టి నేను పోరాటానికి బయలుదేరానని అన్నారు. నిన్న



మహారాష్ట్రలో సీఎం ఉద్ధవ్ థాకరే అడుగుతున్నరు. మీరు రైతుబంధు ఇస్తున్నారట. మీరు రైతు బీమా ఇస్తున్నారట. బార్డర్ వాళ్లు తెగ ఇబ్బంది పెడుతున్నరు. ఎట్లా ఇస్తున్నారో కాస్త చెప్పండి. మేము కూడా స్టార్ట్ చేస్తం అని అడిగారు. అందుకే.. తెలంగాణలో జరిగే పనులు దేశవ్యాప్తంగా జరగాలని దేశం కోరుతోంది. దేశం గురించి మనం కూడా కొట్లాడాలి. బంగారు తునక లాంటి తెలంగాణను చేసుకోవాలి.. అని సీఎం కేసీఆర్ వెల్లడించారు. ఇంకా కేసీఆర్ మాట్లాడుతూ 14 ఏళ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని తెలిపారు. ప్రజలిచ్చిన శక్తితోనే నేనిలా నిలబడ్డానని చెప్పారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని, రాష్ట్రంలో విద్యుత్, నీటి సమస్యలు తీరిపోయాయని తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణ దూసుకెళ్తోందని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రాంత సందర్శనకు వస్తే పదిమంది కార్యకర్తలు ఉండేది. ప్రజల్లో పెద్దగా ఆశ ఉండేది కాదు. కేసీఆర్ వస్తుండు పోతుండుగని వస్తదా తెలంగాణ అనే మాట ఎక్కువగా ఉండేది. వేరే పార్టీల వాళ్ల కన్ఫ్యూజ్ చేసిది. భూపాల్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత నారాయణఖేడ్‌కు జరుగుతున్న సేవ, హరీశ్‌రావు మంత్రిగా ఉండి భూపాల్‌రెడ్డిని గెలిపించిన సందర్భంలో ఇక్కడ చేసిన సేవ ఇన్ని రోజులైనా చిమ్నిబాయిని గుర్తుంచుకొని పిలిపించడం సంతోషంగా ఉందని అన్నారు. గతంలో రవాణా మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో తిరిగాను. సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు, ఆందోల్ పర్యటించాను. గల్లీ గల్లీలో పాదయాతలు కూడా చేశారు. అక్కడే వారం పది రోజులు ఉండి జిల్లా అధికారులు, కలెక్టర్లను వెంటపెట్టుకొని రేగోడు, రాయికోడు, కంగ్టి, న్యాల్కల్ మండలాలు వరుస పెట్టి తిరిగాం. కొన్ని కొన్ని పనులు చేయగలిగాం. చాలా విచిత్రమైన పరిస్థితి ఉండేది. బుగ్గరామన్న చెరువు, గంగ కత్వా చెరువు ఉండేది. జహీరాబాద్ నియోజకవర్గంలో ఏడుకుల చెరువులు గందరగోళ మైనప్పుడు లక్ష్మారెడ్డి, అప్పటి ఎమ్మెల్యే భాగన్న, గోవర్ధన్‌రెడ్డి తనను తీసుకెళ్లి.. ఇవన్నీ బాగు కావాలని ఎంతో కొంత ప్రయత్నం చేశాం. చాలా బాధ కలిగిలేది. అవని చూసి అవగాహన అయిన తర్వాత.. మొత్తం తెలంగాణ వెనుకబడే యిబడినట్లు ఉంది కాబట్టి.. తెలంగాణ రాష్ట్రం అయితే తప్ప ఇది బాగుపడది నిర్ణయానికి వచ్చి.. మీ అందరి దీవెన, సహకారంతో యుద్ధం చేశాం. 14 సంవత్సరాలు కొట్లాడిన తర్వాత ఆమరణ దీక్ష పట్టి చావు అంచు వరకు పోతే అప్పుడు తెలంగాణ ఇస్తమని ప్రకటించింది. ఆ తర్వాత మళ్లీ మోసం జరిగింది. మళ్లీ అందరం కలిసి కొట్లాడం. సంగారెడ్డి, జహీరాబాద్, ఆంథోల్ ప్రాంతం కూడా ఉద్యమంలో ముందుకు ఉరిగింది. బ్రహ్మాండంగా పట్టుబట్టి రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ ఏర్పడే ముందు ఎన్నో బద్నాంలు పెట్టారు. అపనమ్మకాలు కలిగించారు. మీకు కరెంటు రాదు.. చీకటి ఉంటది.. పరిశ్రమలు మొత్తం తరలిపోతయ్.. పరిపాలన చేతకు మీకు అని మాట్లాడారు. ఎవరైనా ఈ మాటలు మాట్లాడారో వాళ్ల దగ్గర కరెంటు లేదు. మన తెలంగాణ ఇవాళ 24 గంటల కరెంటు ఉన్నది.. మీ అందరికీ తెలుసు. 24 గంటలు నాణ్యమైన కరెంటు ఇచ్చే రాష్ట్రం దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగా. ఇదంతా మీరిచ్చిన బలం, మీ దీవెన బలం. కరెంటే కాదు, మంచినీళ్ల శాశ్వతంగా బాధ పోయింది. రూ.2వేల పింఛన్ ఇచ్చే రాష్ట్రం లేదు ఇండియాలో ఇవాళ వృద్ధులంతా చాలా గౌరవంగా ఉన్నరు. కోడళ్లు మునుపు వాళ్లను సరిగా చూసుకోకపోయేది. ఇప్పుడు అత్తా రా.. అవ్వా రా అని తీసుకుపోయే పరిస్థితి ఉన్నది. గ్రామాల్లో ఒక ధీమా వచ్చింది. పేదలకు ఇబ్బంది లేకుండా బియ్యం ఇచ్చేది పెంచుకున్నాం. పెన్షన్లు ఇచ్చుకుంటున్నాం. ఆడపిల్ల పెండ్లయితే లక్ష రూపాలు ఇచ్చుకుంటున్నం. చాలా మంచి కార్యక్రమాలు చేశాం. వ్యవసాయ రంగంలో చాలా మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయ్. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు భారీగా స్కాలర్‌షిప్ ఇస్తున్నాంచ విద్యార్థులు బయటకు వెళ్లి చదువుకోవాలంటే ఏ రాష్ట్రం సైతం రూ.20లక్షల స్కాలర్‌షిప్ ఇవ్వదు ఏ రాష్ట్రం ఇండియాలో. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు మీద, జ్యోతిరావుపూలే పేరు మీద రూ.20లక్షల స్కాలర్‌షిప్ విద్యార్థులకు ఇచ్చే ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేఅన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో ఒక్కో విద్యార్థిపై రూ.1.20లక్షల ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్య అందిస్తున్నాం. విద్యార్థులు బ్రహ్మాండంగా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, అంతర్జాతీయ స్థాయిలో పోటీపరీక్షల్లో ర్యాంకులు సాధిస్తున్నారు. అందరికీ ఇది గర్వకారణం. తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్. అనేక రంగాల్లో నెంబర్ వన్‌గా నిలబడ్డాం. మీ అందరి దీవెనలతో ముందుకెళ్తున్నాం అని వివరించారు. ఎంపీ బీబీపాటిల్ ఎన్నికల సమయంలో అల్లాదుర్గంలో పెద్ద బహిరంగ సభ జరిగింది. ఆ రోజు మాట ఇచ్చాను. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి కావొస్తున్నది. సంగారెడ్డి జిల్లా అంథోల్, నారాయణఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి నియోజకవర్గాలకు నీళ్లు తెచ్చి ఇచ్చే బాధ్యత నాది అని చెప్పాను. చాలా సంతోషంగా ఉంది. రూ.4వేలకోట్లతో నాలుగు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టుకు నా చేతులతో శంకుస్థాపన చేశాను. మంత్రి హరీశ్‌రావు క్రియాశీలమైన మంత్రి. ప్రజల కోసం పనిచేయాలనే తపన ఉన్న మంత్రి. ఆయన జిల్లాలో ఉన్నందున చాలా మంచి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఎంపీ, ఎమ్మెల్యేలు అందరు కలిసి అధికారులు, కాంట్రాక్టర్ల వెంటపడి ఏడాదిన్నర లోపు ప్రాజెక్టు పనులు పూర్తి చేయించి.. అన్ని ప్రాంతాలకు నీరందేలా చూడాలని మంత్రి హరీశ్‌రావుకు సీఎం కేసీఆర్ సూచించారు. రూ.2,653 కోట్ల అంచనాతో సంగమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని, రూ.1,774 కోట్ల అంచనాతో బసవేశ్వర ఎత్తిపోతల పథకాన్ని నిర్మించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టింది. ఈ ఎత్తిపోతల పథకాలు పూర్తయితే సంగారెడ్డి, అందోలు, జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లోని 3.84 లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందడం ఇక ఖాయమేనని అన్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా సంగారెడ్డి, అందోలు, జహీరాబాద్, నారాయణఖేడ్‌లోని 11 మండలాల్లోని 231 గ్రామాల్లోని 2.19 లక్షల ఎకరాలకు సాగుకు 12 టీఎంసీల నీళ్లు రానున్నాయి. బసవేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా అందోలు, నారాయణఖేడ్ నియోజకర్గాల్లోని 8 మండలాల్లోని 166 గ్రామాల్లోని 1.65 లక్షల ఎకరాల సాగుకు 8 టీఎంసీల నీటిని అందించనున్నారు. ఈ రెండు ఎత్తిపోతల పథకాల నిర్మాణాల టెండర్లను మెఘా ఇంజనీరింగ్ సంస్థ దక్కించుకున్నది. ఈ కార్యక్రమంలో మంతరి హరీష్ రావు, ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, ఎంపి బిబి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిని నేషనల్ హైవే చేయాలి
### కిషన్‌రెడ్డికి వినోద్‌కుమార్ లేఖ


హైదరాబాద్,ఫిబ్రవరి21: హైదరాబాద్ నుంచి రామగుండం వయా సిద్దిపేట, కరీంనగర్, పెద్దపల్లి రాజీవ్ రహదారిని స్టేట్ హైవే నుంచి నేషనల్ హైవేగా అప్ గ్రేడ్ చేయాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు జాతీయ రహదారులతో అనుసంధానం చేయాలని కోరుతూ.. కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డికి సోమవారం లేఖ రాశారు. రాజీవ్ రహదారిలో వాహనాల రాకపోకలు పెరిగి రద్దీగా మారడమే కాకుండా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. రాజీవ్ రహదారిని నేషనల్ హైవే గా అప్ గ్రేడ్ చేయాలని, మహారాష్ట్ర



లోని చంద్రపూర్, నాగ్‌పూర్ వరకు రాజీవ్ రహదారిని విస్తరించాలని కరీంనగర్ ఎంపీగా నాడు పార్లమెంటులో ప్రస్తావించిన విషయాన్ని వినోద్ కుమార్ గుర్తు చేశారు. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 30లో పేర్కొన్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులను మరింత అభివృద్ధి చేయాలని, మారుమూల ప్రాంతాలకు కూడా రహదారి కనెక్టివిటీ పెంచాలని వినోద్ కుమార్ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రానికి నేషనల్ హైవే కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయాలని తనతోపాటు సహచర టీ.ఆర్.ఎస్. ఎంపీలు అప్పటి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరామని, సూత్రప్రాయంగా అంగీకారాన్ని తెలిపి ఇప్పటికీ ఏ ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని వినోద్ కుమార్ గుర్తు చేశారు.పెద్దపల్లి జిల్లాకు జాతీయ రహదారితో కనెక్టివిటీ ఇప్పటి వరకు లేదని, రాజీవ్ రహదారిని నేషనల్ హైవే గా అప్ గ్రేడ్ చేస్తే పెద్దపల్లి జిల్లాకు జాతీయ రహదారి కనెక్టివిటీ కలుగుతుందని, పెద్దపల్లి జిల్లాను కలుపుకుని 33 జిల్లాలకు జాతీయ రహదారి సౌకర్యం కలుగుతుందని వినోద్ కుమార్ అన్నారు. ఈ అంశాలపై కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి చొరవ తీసుకోవాలని, రాష్ట్రానికి సముచిత న్యాయం జరిగేలా కృషి చేయాలని వినోద్ కుమార్ కోరారు.

## మార్చి 4నుంచి యాదాద్రి బ్రహ్మోత్సవాలు


యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి21: యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 4 వ తేదీ శుక్రవారం నుంచి 14 వ తేదీ సోమవారం వరకు పదకొండు రోజుల పాటు కొనసాగనున్నాయి. సవాహ్నిక దీక్షతో పాంచరాత్ర ఆగమ సిద్ధాంతానుసారం బాలాలయం నందు బ్రహ్మోత్సవాలు నిర్వహిచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.గీత ఒక ప్రకటనలో తెలిపారు. 10 తేదీ గురువారం రాత్రి 9 గంటలకు స్వామివారి ఎదుర్కోలు మహోత్సవం, 11వ తేదీ శుక్రవారం



ఉదయం 11 గంటలకు స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం, 12 వ తేదీ శనివారం రాత్రి 7 గంటలకు స్వామి వారి దివ్య విమాన రథోత్సవం నిర్వహిస్తారని ఏవో తెలిపారు. ఉత్సవాలన్నీ బాలాలయం నందు కొవిడ్ నిబంధనలు పాటిస్తూ నిర్వహిస్తామని ఏవో గీత తెలిపారు.

## దాణా కుంభకోణంలో లాలూకు
# ఐదేళ్ల జైలు


మొదటిపేజీ తరువాయి..



అనంతరం శిక్ష ఖరారు చేసింది. దాణా కుంభకోణానికి సంబంధించి ఇతర కేసుల్లో దోషిగా తేలిన లాలూకు ఇప్పటికే 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. మూడున్నర ఏళ్ల పాటు జైలులో గడిపిన ఆర్జేడీ చీఫ్.. అనారోగ్యం కారణాలతో ఇటీవలే బెయిల్?పై బయటకు వచ్చారు. రాంచీ హాస్పిటల్?లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న ఆయన.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు విచారణకు హాజరయ్యారు. 1996లో నమోదైన దాణా కుంభకోణం కేసులో 170 మంది నిందితులుగా ఉండగా.. వారిలో 55 మంది ఇప్పటికే మరణించారు. దాణా కుంభకోణంలోనే భగల్‌పూర్ ట్రెజరీ నుంచి అక్రమంగా డబ్బు విత్ డ్రా చేసిన కేసు విచారణ పాట్నా సీబీఐ కోర్టులో పెండింగ్?లో ఉంది. దాణా కుంభకోణంలో ఆర్జేడీ చీఫ్ లూలూ ప్రసాద్ యాదవ్‌కు ఐదేళ్ల శిక్ష ఖరారు కావడంపై ఆయన కుమారుడు, బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ స్పందించారు. కోర్టు తీర్పుపై తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయనని అన్నారు. బీజేపీపై పోరాటం చేస్తున్నందుకే తన తండ్రిని జైలు పాలు చేశారని తేజస్వీ ఆరోపించారు. బీజేపీతో చేతులు కలిపి ఉంటే లూలూజీ సత్యహరిశ్చంద్రుడయ్యేవారని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను వ్యతిరేకించినందునే ఆయన జైలు శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి తామెప్పుడూ భయపడమని అన్నారు.

### కేసీఆర్‌ను ఓడించడమే బీజేపీ లక్ష్యం

హైదరాబాద్,ఫిబ్రవరి21: సీఎం కేసీఆర్‌ను ఓడించటమే బీజేపీ లక్ష్యమని ఆ పార్టీ నేత మురళీధరరావు స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం.. ముఖ్యమంత్రులు ఏమైనా చర్చించుకోవచ్చన్నారు. అభివృద్ధికి సంబంధించిన చర్చలు జరిపితే సీఎం కేసీఆర్ స్పష్టత ఇవ్వాలని తెలిపారు. సినీ నటుడు ప్రకాష్ రాజ్‌తో కేసీఆర్ కలిసి ప్రయాణం చేయడంపై అనేక సందేహాలున్నాయన్నారు. దేశ సైనిక శక్తిని గతంలో అనుమానించిన వ్యక్తి ప్రకాష్ రాజ్ అని విమర్శించారు. సర్జికల్ స్ట్రయిక్స్ విషయంలో ప్రశ్నించి, అనుమానించి, అవమానించిన వ్యక్తి ప్రకాష్ రాజ్ అని అన్నారు. కేసీఆర్ కూడా సర్జికల్ స్ట్రైక్‌ను ప్రశ్నించారని...దాన్ని ప్రశ్నించడం అంటే



సైనిక శక్తిని ప్రశ్నించడమే అని ఆయన తెలిపారు. దేశ ఉనికిని, దేశ ఐక్యతను టీఆర్ఎస్ ప్రశ్నిస్తోందన్నారు. అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలదోసిన పార్టీ కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో టీఆర్ఎస్ అవినీతి బయటపడుతుందని... అందుకే దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేశ విచ్ఛిన్నకర శక్తులతో, అవినీతిపరులతో కేసీఆర్ కలుస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ రాజకీయాలు చేయాలంటే... ముందు తెలంగాణలో విజయం సాధించాలని హితవుపలికారు. గతంలో కూడా కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ అన్నారని... ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. కేసీఆర్ రాజకీయ వ్యూహాలను తెలంగాణ ప్రజలు ఓడించి తీరుతారని మురళీధరరావు పేర్కొన్నారు.

# కోల్‌స్కామ్‌పై మోసీ సర్కార్ మౌనం

మొదటిపేజీ తరువాయి..

బట్టి అర్దం చేసుకోవచ్చన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీధర్ నిర్ణయాలతో జైలుకి వెళ్ళే పరిస్థితి వస్తుంది. ప్రైవేట్ కాంట్రాక్టర్ లకు లబ్ది చేకూర్చే ప్రయత్నం చేశారు. టెండర్ అయ్యాక టెండర్ దారుడు ఇంకో పెట్టుబడి దారున్ని తెచ్చుకోవచ్చు అని నిబంధన పెట్టారని మండిపడ్డారు. కేసీఆర్-మోడీకి అసలు పడనప్పుడు సింగరేణి సంస్థ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అదాని దగ్గర కరెంట్ కొనాలని మోడీ ఒత్తిడి పెంచుతున్నారని కేసీఆర్ చెప్తున్నారు. మరి సింగరేణి బొగ్గును అదానీకి కట్టపెడుతుంటే నీకు కనిపించడం లేదా..? అని రేవంత్ ప్రశ్నించారు.

భూగర్భ గనులను కేసీఆర్ కుటుంబం దోచేస్తోందన్నారు. కేంద్రం ఎందుకు నివేదిక అడగలేదని నిలదీసారు. కేంద్రం సైలెంట్ గా ఉంది అంటే మోడీ- కేసీఆర్ అవినీతికి మద్దతు ఇస్తున్నట్టు కదా..? కెసిఆర్ దోపిడీ కి పాల్పడితే? జైలుకు పంపిస్తా అంటున్న సంజయ్..కిషన్ రెడ్డికి సవాల్ విసురుతున్నారు. మేము ఫిర్యాదులు చేసినా ఎందుకు విచారణ చేయడం లేదు.. సింగరేణి సిఎండి శ్రీధర్ మీద తీవ్ర విమర్శలు ఉన్నప్పుడు కేంద్రం ఎందుకు స్పందించడం లేదని రేవంత్ రెడ్డి అన్నారు. దీని వెనక.. మోడీ.. కేసీఆర్ కి ఉన్న చీకటి వ్యవహారం ఏంటన్నది బయటపడాలన్నారు. కేసీఆర్ యూపీయేను బలహీన పర్చి ఎన్డీయేని పెంచే పనిలో ఉన్నారు. మోడీ దగ్గర కేసీఆర్ సుపారీ తీసుకున్నాడని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్‌కి అనుబంధంగా ఉండే పార్టీలతో కలిసి యూపీయేని బలహీనపరిచే పనిచేస్తు న్నారు. దేవెగౌడ నాకు సహకరిస్తున్నారు అని కేసీఆర్ చెప్పారు. కానీ కేసీఆర్‌తో వ్యక్తిగత పనుల మీద మాట్లాడినా అని చెప్పారు. శరద్ పవార్ ఏమో తెలంగాణ..మహారాష్ట్ర అభివృద్ధి చర్చ చేశాం అని ట్వీట్ చేశారు. మహారాష్ట్ర సీఎంవో రెండు రాష్ట్రాల మధ్య జల వివాదం?పరిశ్రమ వివాదంపై చర్చించాను అని ట్వీట్ చేశారు. సుప్రియ సులే కూడా అభివృద్ధి పైనే చర్చ చేశాం అని ట్వీట్ చేశారు. కేసీఆర్ కూటమి గురించి ఎక్కడ మాట్లాడలేదు అని వాళ్ళు పోస్ట్ చేశారు. నిజంగానే మోడీకి వ్యతిరేకంగా మాట్లాడాలి అని కెసిఆర్ అనుకుంటే ఉత్తర ప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలన్నారు. దేశ్ కి నేతా అంటే అయిపోతారా? రాష్ట్ర పతి నువ్వే అని శరద్ పవార్ కి చెప్పాడంట కేసీఆర్. అలాంటి ఆలోచన ఏమీ లేదు. నీకేమైనా ఉంటే..నువ్వు ప్రయత్నం చేసుకో అని శరద్ పవర్ చెప్పాడంటున్నారని రేవంత్ అన్నారు. యూపీఏను చీల్చడం ద్వారా కాంగ్రెస్‌ను బలహీనపర్చి ఈ దేశానికి నరేంద్రమోదీని మూడోసారి ప్రధానమంత్రిగా చేయడానికి సీఎం కేసీఆర్ పూర్తి స్థాయిలో పనిచేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌ను బలహీనం చేయాలంటే... యూపీఏలో ఉన్నవాళ్లను చీల్చాలన్నారు. సీఎం కేసీఆర్ యూపీఏలో ఉన్నవాళ్లను చీల్చడానికి ప్రయత్నం చేస్తున్నారా? లేక ఎన్డీయేలో ఉన్నవాళ్లను చీల్చడానికి ప్రయత్నం చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ఇకపోతే ఎమ్మెల్యే జగ్గారెడ్డికి తామంతా అండగా ఉంటామని, దీనిపై సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించారు.జగ్గారెడ్డి ఇష్యూ తమ దృష్టికి వచ్చిందన్నారు. తమ పార్టీ పెద్దలు జగ్గారెడ్డితో మాట్లాడుతున్నారని తెలిపారు. గతంలో సీనియర్ నేత వీహెచ్‌పై ఇలాగే సోషల్ మీడియాలో ప్రచారం జరిగిందని, ఆరా తీస్తే కౌశిక్‌రెడ్డి అనుచరుడని తేలిందని తెలిపారు. జగ్గారెడ్డి ఇష్యూ తమ కుటుంబ సమస్య.. అందరం కూర్చొని మాట్లాడుకుంటామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వ్యతిరేకంగా పోస్టులు వచ్చాయని కుంగిపోవద్దని సూచించారు. ఇలాంటి విషయంలో మరింత బలంగా ఉండాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. పీసీసీ చీఫ్‌గా కొన్ని నేను బయటికి చెప్పలేనన్న ఆయన.. జగ్గారెడ్డి నాకు వ్యక్తిగతంగా మంచి స్నేహితుడన్నారు.. నేను రాజకీయాలకు రాకముందు కూడా జగ్గన్నతో పరిచయం ఉందన్న ఆయన.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకరావడానికి మేం అందరం కలిసి పనిచేస్తాం అని ప్రకటించారు..

### మహాశివరాత్రికి ముస్తాబవుతున్న ఉజ్జయిని
#### 21 లక్షల దీపకాంతుల వెలిగించేలా ఏర్పాట్లు

భోపాల్,ఫిబ్రవరి21(ఆర్ఎన్): మహా శివరాత్రి పర్వదినం రోజున ఉజ్జయినిలోని మహా కాళేశ్వరుడి ఆలయం దీపాల వెలుగుల్లో కాంతులీననున్నది. 21లక్షల దీపాలను వెలిగించి.. గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇంతకు ముందు 11 నుంచి 15లక్షల దీపాలను వెలిగించాలని అనుకున్నా.. దీన్ని 21లక్షలకు పెంచారు. శివరాత్రి పర్వదినం రోజున శిప్రా నది ఒడ్డున మాతా మందిర్ ఘాట్ నుంచి రామ్‌ఘాట్ వరకు 12లక్షల ప్రమిదలు, మిగతా దివ్వెలను పలుచోట్ల వెలిగించనున్నారు. కాగా దీపాలను 12వేల మంది వలంటీర్లు అవసరం కాగా.. పంచాయతీ, విద్యాశాఖ, మున్సిపల్ కార్పొరేషన్, స్మార్ట్ సిటీలకు ఈ బాధ్యలను అప్పగించారు. గతంలో 15లక్షల దీపాలను వెలిగించాలని అనుకున్నామని, ప్రస్తుతం లక్ష్యాన్ని మరింత పెంచామన్నారు. ఇదిలా ఉండగా.. దీపావళి సందర్భంగా అయోధ్యలో 12లక్షల దీపాలను వెలిగించిన విషయం తెలిసిందే. వివిధ ఘాట్ల వద్ద 12లక్షల దీపాలు, మహాకాల్ ఆలయంలో 51వేల దీపాలు, ఫ్రీగంజ్ టవర్‌పై లక్ష, మంగళనాథ్, చింతామన్, కాలభైర, భఖిమాత, నగరంలో హర్‌సిద్ధి ఆలయాలతో సహా ఇతర ఆలయాల్లో కూడా దీపాలు వెలిగించనున్నారు.

# డిఈఓపై చర్యలు తీసుకోవాలి

## - డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి

**కరీంనగర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులను వివిధ జిల్లాలకు కేటాయించే క్రమంలో అనేక అవకతవకలు, అక్రమాలకు పాల్పడి చాలా మంది ఉపాధ్యాయులకు నష్టం కల్గించినందున పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో డిటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.... ఓ వైపు ప్రభుత్వం స్థానికత లేకుండా జి.వో. అమలు చేయడంతో వేల మంది ఉపాధ్యాయులు నష్టపోయిన సందర్భంలో కనీసం ఉన్న జి.వో అమలు చేయాల్సిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యాశాఖాధికారి సమగ్ర సీనియారిటీ లిస్టులు ఇవ్వకుండా, మెడికల్ కేటగిరి లో స్పైన్ సర్జరీ సర్టిఫికెట్ ఉన్న కొంతమందికి అవకాశం ఇచ్చి మరికొంతమందికి ఇవ్వక పోవడం, సీనియర్లను కాదని జూనియర్లకు కోరుకున్న జిల్లాలు కేటాయించడం వల్ల డిఈఓపై తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యంరఘుశంకర్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల పట్ల కరీంనగర్ డిఇవో అవలంభించే అహంకార పూరిత, అనుచిత, అసంబద్ధ వైఖరి, అర్థం కాని పొంతన లేని ప్రశ్నలు అడుగుతూ, భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు పాఠశాల వదలి వెళ్ళవద్దని ఆజ్ఞాపించడం చూస్తే డిఈఓ మధ్యయుగం నాటి ఆధిపత్య భావజాలంతో ఉపాధ్యాయులను తీవ్ర అసహనానికి గురి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యం.రఘుశంకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి, అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డా. యం. గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజిరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డి. ఏసురెడ్డి, రాష్ట్ర పూర్వాధ్యక్షులు కె. నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అటుకుల శ్రీనివాస్ రెడ్డి, తూముల తిరుపతి, జిల్లా పూర్వాధ్యక్షులు పి. ఈశ్వర్ రెడ్డి, ఏ.సంజీవరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పి. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# సిసి రోడ్ల పనుల ప్రారంభం

**చిగురుమామిడి ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** చిగురు మామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఎస్.ఆర్. జి.ఎస్. నుండి మంజూరైన రూ. 10 లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీలోని 9వ వార్డులో సోమవారం సిసి రోడ్డు



పనులను ఆ గ్రామ సర్పంచ్ జక్కుల రవీందర్, ఎంపీడీవో విజయలక్ష్మి, నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డిలు కొబ్బరి కాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని వారు కోరారు. నిధుల మంజూరుకు కృషితోపాటు ముదిమాణిక్యం గ్రామ రోడ్డు మాంజురికి ప్రపోజల్ పంపిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ రవి ప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ ఎడవెల్లి భాస్కర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ముంజ వెంకన్న, గ్రామ పంచాయితీ కార్యదర్శి జ్యోతి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, మాజీ సర్పంచ్ చెప్యాల నారాయణరెడ్డి, వార్డు సభ్యులు చింతం మహేందర్,పోలోజు సంతోష్ కుమార్, శానగొండ రవీందర్, బోయిని గణేష్ బాబు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని రమేష్, గ్రామస్తులు కుతుబుద్దీన్, గాదాసు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలికకు 'మహీంద్ర మేనేజర్' చేయూత

**కథలాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** ఇటీవల తండ్రిని అనారోగ్యం కబలించడంతో చిన్నారి అనాథగా మారిన సంఘటన కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో చోటుచేసు కుంది. సిరికొండ గ్రామానికి చెందిన రాచకొండ



లక్ష్మి నర్సయ్య కూలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిం చుకుంటున్నాడు. మూడేళ్ల క్రితం కూతురు చిన్నారి తల్లి చందన కనికరం లేకుండా కుటుంబాన్ని, చిన్నారిని వదిలి వెళ్ళిపోయింది. భార్య ఆచూకీ లేకుండా పోవడంతో కూతు రును పోషిస్తూ లక్ష్మి నర్సయ్య జీవిస్తున్నాడు. ఇటీవల కిడ్నీ సంభందిత అనారోగ్యంతో మరణించాడు.ప్రస్తుతం చిన్నారి ఆలనాపాలనా నాయనమ్మ చూస్తోంది.కానీ అనారోగ్యంతో ముసలమ్మ మంచానికే పరిమితం కావడం దీంతో చిన్నారి జీవితం అగమ్యగోచరంగా తయారైంది.విషయాన్ని గ్రామ ఎంపిటిసి దొప్పల హైమవతి జలంధర్ తో పాటు పలువురు చిన్నారి దీన స్థితిని సోషల్ మీడియాలో షేర్ చేయగా హైదరాబాద్ మహేంద్ర కంపెనీ మేనేజర్ నల్ల శేఖర్ స్పందించి చిన్నారి కుటుంబానికి నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందించారు. కాగా కోరుట్ల పట్టణానికి చెందిన కౌన్సిలర్ దాసరి సునీత శేఖర్ లు 5 వేలు ఆర్థిక సహాయం అందించి చిన్నారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎంపిటిసి జలంధర్ మాట్లాడుతూ.... చిన్నారి కుటుంబానికి చేయూత అందిస్తే తప్ప పూట గడవని పరిస్థితి నెలకొందని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని, ప్రభుత్వం అనాథ చిన్నారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగూరి లక్ష్మీనారాయణ, మూర్తి, దొప్పల జలందర్, గాంధారి శ్రీనివాస్, పుప్పాల శంకర్ బాబు, రుద్ర విఘ్నేష్, కర్క రాజేష్, జలపతి, రాకేష్, యాకూబ్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అద్దె వాహనాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### బినామీ వాహనాలపై జిల్లా కలెక్టర్ విచారణ జరపాలి

**కరీంనగర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** ప్రభుత్వ శాఖలలో వినియోగిస్తున్న అద్దె వాహనాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, అద్దె 1 కిలోమీటర్కు 20 రూపాయలు ఇవ్వాలని, కరీంనగర్ జిల్లా ప్రైవేట్ హైర్ వెహికల్స్ ఓనర్స్ యూనియన్ ,సిఐటియు ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ కు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి మాట్లాడుతూ.... పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ అధికారులే బంధువుల పేరుతో డ్రైవర్ల పేరుతో వాహనాలను ప్రభుత్వ కార్యాలయాల్లో అద్దెకు తిప్పుతున్నారు. కొన్ని ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు, విద్యార్థుల పరీక్షల సమయంలో మరియు ముఖ్యమంత్రి, పై స్థాయి అధికారులు జిల్లా పర్యటన సందర్భంగా కాన్వాయ్ లో వైట్ ప్లేట్ వాహనాలు అద్దెకు పెట్టి తప్పుడు బిల్లులు పొంది ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

ప్రైవేటు ట్రావెల్స్ యజమానుల పెట్టిన తప్పుడు బిల్లులపై అట్టి బినామీ వాహనాలపై జిల్లా కలెక్టర్ విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడుగు గంగరాజు,ఈశ్వర్




యాదగిరి, లింగమూర్తి, ఎండి అంజాద్ ఖాన్, వొడ్నాల శ్రీనివాస్, పైడిపాల రాజేశం, బొమ్మిడి శ్రీనివాస్, చిట్యాల హరీష్, టి. శ్రీనివాస్, పబ్బతి మధు, కాంపల్లి స్వామి, కే.తిరుపతి, సదానందం, ఫారుఖ్ ఖాన్ పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన చైల్డ్ లైన్

**జనగామ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన చైల్డ్ లైన్ అప్పగించిన సంఘటన సోమవారం జనగామలో చోటు చేసుకుంది.

ఇక సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిడిగొండ గ్రామంలో సుమారు 8 యేండ్ల బాలుడు అటు ఇటు తిరుగుతూ



కనపడగా, బాలుడు ఎలాంటి వివరాలు చెప్పకపోవడంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారికి ఫోన్ ద్వార సమాచారం అందించారు. వెంటనే బాలల పరిరక్షణ విభాగం అధికారి ఐసిపిఎస్,చైల్డ్ లైన్ సిబంది గ్రామానికి వెళ్ళి బాలుడితో మాట్లాడి తల్లి తండ్రుల వివరాలు అడగారు. వరంగల్, హైదరాబాద్ అని చెప్పగా, బాలుడు చెప్పిన వివరాలని బట్టి బాలుడి తల్లి దండ్రులు బాలుడిని మందలించడంతో బాలుడు ఇంటి నుంచి రాత్రి పారిపోవడం జరిగిందని చెప్పగా అక్కడ ఉన్న వాళ్ళతో తనిఖి చేయంచి వారి ఆచూకి కనుకోన్నారు. జనగామలో ఉన్న గుండ్ల గడ్డ ఏరియా లో నివాసం ఉంటున్నారు అని తెలియగా చైల్డ్ వెల్ఫేర్ కమిటి ముందుకు రమ్మని చెప్పారు. బాలుడి కోసం వచ్చిన తల్లి తండ్రులు గా నిర్ధారించుకొని చైల్డ్ వెల్ఫేర్ కమిటి మెంబెర్స్ కవిత, శ్రీలత, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి రవికాంత్, చైల్డ్ లైన్ అధ్వర్యంలో తల్లి తండ్రులకు అప్పగించారు.

ఈ సందర్బంగా జయంతి జిల్లా సంక్షేమ అధికారి జనగామ మాట్లాడుతూ.... 18 సంవత్సరాలలోపు బాలబాలికల సమస్యల పరిష్కారం కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ -1098 నిరంతరం రోజుకు 24 గంటలు పని చేస్తుందని తెలిపారు. అనాథ బాలలు, పారిపోయి వచ్చిన బాలలు, తప్పిపోయి వచ్చిన బాలలు, భిక్షాటన చేసే బాలలు, వీధి బాలలు,బాల్య వివాహాలకు గురి అవుతున్న బాలలు, బాల కార్మికులు, భౌతిక, లైంగిక, మానసిక హింసలకు గురి అవుతున్న బాలలు, అక్రమ రవాణాకు గురి అవుతున్న బాలలు, రక్షణ, సంరక్షణ అవసరం అయిన బాలలు అందరూ ఈ చైల్డ్ హెల్ప్ లైన్-1098 సేవలను వినియోగించు కోవచ్చునని తెలిపారు.



# 2022 కెవిపిఎస్ డైరీ ఆవిష్కరణ

**జనగామ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో డీసీపీ కార్యాలయంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ సీతారామ్ మాట్లాడుతూ.... డైరీలో సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా జీవోలు, సెక్షన్లు క్లియర్‌గా డైరీలో పొందు పరిచారని అన్నారు. మహనీయుల జయంతులు, వర్ధంతులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుటి దేవదానం, బొట్ల శేఖర్, అవాజ్ జిల్లా కార్యదర్శి యండి అజారుద్దీన్, స్టేట్ కమిటీ మెంబర్ పల్లెర్ల లలిత, ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు ధర్మభిక్షం, నాయకులు యాదగిరి, టిజిఎస్ జిల్లా కార్యదర్శి చందునాయక్ పాల్గొన్నారు.

# నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**జనగామ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** జనగామ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జనగామ జిల్లా నూతన కమిటి గౌరవ అధ్యక్షులు మోర్తాల ప్రభాకర్ అధ్యక్షతన నూతన కమిటీని జనగామ పట్టణములో వై.ఎస్.ఎస్.ఆర్. భవనంలో



ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కమిటి అధ్యక్షులుగా కోతి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కాటమైన హరిప్రసాద్, కోశాధికారి పరుష సిద్దులు, ఉపాధ్యక్షుడుగా పరమేశ్వర చారి, రఘు, షమీ, కమిటీ సభ్యులు గా ఆలేటి రాజు, వంగ మురళి, పల్లపు ఎల్లేశ్, ఉపేందర్, నాగరాజు, శ్రీనివాస్, మహేందర్, శ్రవణ్, రవి, ఉదయ్, శ్రీనివాస్ చారి, జమాల్, ప్రవీణ్, శాదుల్, రమేష్, నరిసింహులు, 30 మంది తో జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.... జనగామ జిల్లాలోని ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

# మానవత్వం చాటుకున్న రిటైడ్ ఆర్‌టిసి ఉద్యోగి

**కొడిమ్యాల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి ఎండి. హమీద్ తిరుమలాపూర్ గ్రామానికి చెందిన ఎడవెల్లి సాగర్ అనే వ్యక్తి కి చెందిన పర్స్ 6000 రూపాయలు విలువ గల కార్డ్స్ జగిత్యాల నుండి వస్తుండగా దారిలో పడిపోగా అతనికి ఫోన్ చేసి ఇచ్చిన ఎండి. హమీద్ ని



అభినందించి సన్మానిస్తున్న కొడిమ్యాల మండల తెరాస యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి వార్డు సభ్యులు మొగిలి రాకేష్, మైనార్టీ నాయకులు తాజ్, మొబిన్, రిజ్వాన్, గడ్డమీది శ్రీను, ఆసిఫ్, ఎండి. అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను, చైర్ పర్సన్‌ను కలిసిన వర్తక సంఘ బాధ్యులు

**జగిత్యాల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ వర్తక సంఘం ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా గుడికందుల మహేష్, కోశాధికారిగా కప్పల శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా బోయిన్పల్లి ప్రశాంత్ రావు తదితరులు గెలుపొందగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప





గుచ్ఛాన్ని అందజేయగా, శుభాకాంక్షలు తెలియజేసి వారిని శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో నాయకులు భోగ వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ల బోడ్ల జగదీష్, భోగ ప్రవీణ్, ఊటూరి నవీన్, తదితరులు కౌన్సిలర్ బోడ్ల జగదీష్, కోటగిరి అజయ్, బట్టు నితిన్, పాల్గొన్నారు.

# నూతన జ్యువెలర్స్ షాప్ ప్రారంభించిన జడ్పీ చైర్మన్

**చిల్పూర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని చిన్న పెండ్యాల గ్రామంలో వ్యాపారవేత్త రఘువీర్ సింగ్ ఏర్పాటు చేసిన ఓం హరి జ్యువెలరీ షాప్ ను ప్రారంభించిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ మరియు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిటిసి ఉమా సమ్మయ్య, మండల రైతు కో ఆర్డినేటర్ జనగాం యాదగిరి, హరిబాబు, దామోదర్, కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మాతృభాషా దినోత్సవం

**కథలాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** పెగ్గెర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ సరస్వతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మెన్ తేలు భూమన్నలు పాల్గొని విద్యార్థులతో కలిసి తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాతృభాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి అని సర్పంచ్ జివిడి ప్రతాప్ రెడ్డి అన్నారు.ప్రిన్సిపాల్ సరస్వతి మాట్లాడుతూ.... తెలుగు భాషా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు పొడుపు కథలు, పద్యాలు, సామెతలు, ఉపన్యాసాల పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ సరస్వతి, సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ భూమన్న లు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోర్తాడ్ లక్ష్మి నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంఎల్సీగా రెండో సారి ప్రమాణ స్వీకారం చేసిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. పాల్గొన్న నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ గుజ్జ సంపత్ రెడ్డి.

# మల్టీ మెగా ఉచిత వైద్య శిబిరం

**జనగామ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో జూబ్లీ ఫంక్షన్ హాల్ లో వాస్విక్ ఫౌండేషన్, హ్యాండ్ ఆఫ్ హెూప్ ఆధ్వర్యంలో మల్టీ



మెగా ఉచిత వైద్య శిబిరం సోమవారం జనగామలో నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని జనగామ జిల్లా జడ్ పి. చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, డీసీపీ సీతారాం ఏసీపీ జి. కృష్ణ, సి.ఐ బాలాజీ వరప్రసాద్, సూపరిండెంట్ సుగుణాకర్ రాజులు ముఖ్య అతిధులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పేషేంట్స్‌కి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి,వాస్విక్ మెంబర్లు లోకమంత్ రెడ్డి, వేలాద్రి, నవీన్, రాకేష్, మహేందర్, బాలరాజు, రాజి రెడ్డి హ్యాండ్ ఆఫ్ హెూప్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్

**జగిత్యాల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** పట్టణ కేంద్రంలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 283వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



డా.సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, కలెక్టర్ రవి నాయక్, గ్రంథాలయ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, రాష్ట్ర బంజారా నాయకులు ఆర్.టీ.ఓ. శ్యామ్ నాయక్, రాయికల్ ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ అశ్వని జాదవ్, బంజారా నాయకులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు , కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 24న జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ఎంపిక

**కథలాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** ఈ నెల 24న మండల స్థాయి కబడ్డీ సెలకన్లను ఊట్ పెల్లి గ్రామంలోని యూపీఎస్ స్కూల్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు కథలాపూర్ మండల కబడ్డీ అసోసియేషన్ కన్వీనర్ బుర్రి లక్ష్మణ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.... ఈ నెల 27 నుంచి మెట్ పెల్లిలో జిల్లా స్థాయి పురుష/మహిళ కబడ్డీ పోటీలను నిరహిస్తున్నట్లు మండల స్థాయిలో ఎంపికైన యువతీ, యువకులను జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల యువతీ యువకులు ఇ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెలక్షన్లకు వచ్చే యువతీ యువకులు సంబంధిత డాక్యుమెంట్లతో మంద్యాహ్నం లోపు రిపోర్ట్ చేయాలని తెలిపారు. పూర్తి వివరాలకు బుర్రి లక్ష్మణ్ (పి.డి) 9989203084, ఎం. ప్రవీణ్ (పి.ఈ.టి) 9701710968 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



కరీంనగర్ పట్టణంలోని మానేరు డ్యాం కట్ట సమీపంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామీ వారి శాశ్వత దేవాలయ నిర్మాణ శంకుస్థాపన మహెూత్సవ భూమి పూజలో పాల్గొన్న నగర మేయర్ సునీల్ రావు.

# విద్యుత్ బిల్లులు... విద్యుత్ కోతలు !

విద్యుత్ బిల్లులు....విద్యుత్ కోతలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రకాల సమస్యలు వేధిస్తున్నాయి. ఫీల్‌గుడ్ వ్యవహారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇస్తున్నారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నారు. ఛార్జీల పెంపిఉ ఇప్పటికే మోపారు. ఇకపోతే తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నా..నష్టాలను భరించడానికి కెసిఆర్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. ఏప్రిల్ నుంచి పెరుగుతున్న విద్యుత్ చార్జీలు ఇప్పుడే పెంచేసారా.. అన్న ఆందోళన కలిగిస్తోంది. చార్జీలు పెంచినా ఇంతగా బిల్లులు వస్తాయా అన్న ఆందోళనలో ఉన్నారు. బిల్లుల జారీలో ఎమైన పొరపాట్లు చోటు చేసుకుంటున్నాయా అన్న సందిగ్ధంలో వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారు. అయితే విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాది నుంచే ఈ డెవలప్‌మెంట్ చార్జీలు కట్టాలంటూ బిల్లుల కింద సూచించినప్పటికీ వినియోగదారులు గమనించలేకపోతున్నారని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. దీనికి సంబంధించి బిల్లుల్లోనే కలిపి ప్రస్తుతం ఇవ్వడంతో బిల్లులు అధికంగా వచ్చాయంటున్నారు. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు చెల్లించాలని విద్యుత్‌శాఖ చెబుతోంది. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతున్న కెసిఆర్..ఇలా గృహ వినియోగదారులపై ఎడాపెడా ఛార్జీలు వేస్తూ ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. చెప్పాపెట్టకుండా వస్తున్న సిబ్బంది ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, హెచ్చరికలు చేయకుండా విద్యుత్ ఫీజులు పీకి పోతున్నారు. డెవలప్‌మెంట్ చార్జీల కింద విద్యుత్‌శాఖ గృహ వినియోగం కనెక్షన్‌లకు బిల్లులు బాదుతోంది. వందల్లో వచ్చే బిల్లులు ప్రస్తుతం వేల రూపాయల్లో చార్జీలు వేస్తుండడంతో వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారు. డెవలప్‌మెంట్ చార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేస్తున్నాయి. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. అయితే ఈ ఫిబ్రవరిలో దాదాపు ప్రతీ వినియోగదారుడికి విద్యుత్ బిల్లులు ఐదింతలు పెరిగి వేలల్లో వస్తున్నాయి.

ఇవేమి బిల్లులని వినియోగదారులు విద్యుత్‌శాఖ అధికారులను సంప్రదించగా డెవలప్‌మెంట్ చార్జీలు కలిపి వస్తున్నాయంటూ సమాధానం చెబుతున్నారు. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొంటున్నారు. డెవలప్‌మెంట్ చార్జీల పేరిట అదనంగా విద్యుత్‌బిల్లులు వసూలు చేస్తున్నా రంటూ వినియోగదారులు మండిపడుతున్నారు. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతు న్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు.





వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టలు తప్పడం లేదు. వారబంది అమలు చేస్తుండటం వల్ల పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరా లకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడు తున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతు న్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. పలు గ్రామాల్లో వ్యవసాయానికి ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు ఇవ్వకపోడంతో రైతులు విద్యుత్ మోటార్ల వద్ద కాలం గఉపుతున్నారు. డ్యామ్‌ల్లో పుష్కలంగా నీరు ఉన్నప్పటికి విద్యుత్ కోతలు విధించడం ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా తెలంగాణలో డెవలప్‌మెంట్ ఛార్జీల పేరుతో వేలకోట్లను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఎపిలో చార్జీలతో పాటు కోతలు ఆందోళన కలిగిస్తున్నాయి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

## అసాధ్యుడు

ఎల్లవ్వ బిఎల్లయ్య లకు ఏకైక సంతానం రాముడు. రాముడిని బాగా ప్రేమగా చూసుకునే వారు. ఏ లోటు లేకుండా పెంచి పెద్ద చేశారు. ఇలా సంతోషంగా ఉన్న వారి కుటుంబంలో కష్టాలు ఎదురయ్యాయి. కొద్దిరోజులకు ఎల్లయ్య మోకాళ్లనొప్పులతో బయటకు వెళ్ళలేక, మంచానికి పరిమితమయ్యాడు. రాముడు ఐదవ తరగతి పూర్తి చేసే వరకు ఎల్లవ్వ కూలి పనులు చేసుకుంటూ చదివించింది.

హఠాత్తుగా ఎల్లవ్వ కు ఆరోగ్యం సహకరించక పోవడం ఫలితంగా కూలి పనులు మాని వేసింది. రాముడు చదువులో ఫస్ట్. ఉపాధ్యాయులు అందరూ మెచ్చుకునేవారు. కానీ తల్లిదండ్రుల అనారోగ్యం ఫలితంగా రాముడు పాఠశాలకు సరిగా హాజరు అయ్యేవాడు కాదు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగం గారు ఇలా




రాముడు పాఠశాలకు తరచు ఎందుకు గైర్హాజర్ అవుతున్నాడని తరగతిలో ఆరా తీస్తే రోజు కూలి పనికి వెళు _న్నాడు అని ఆ డబ్బులతో ఇంట్లోకి సరుకులు, తల్లిదండ్రులకు మందులు కొనే వాడని చెప్పారు. రాముడి కొచ్చిన కష్టాన్ని చూసి ఉపాధ్యాయులందరూ చలించిపోయారు.

మరుసటి రోజు రాముడు పాఠశాలకు వచ్చిన తర్వాత మార్నింగ్ అసెంబ్లీలో ప్రధానోపాధ్యాయులు రాముడిని పిల్చి నువ్వు కూలి పనులు మానేసి రోజు పాఠశాలకు రమ్మన్నారు. నీ చదువుకు అయ్యే ఖర్చు మేమే భరిస్తాం. మీ అమ్మానాన్నలకు మందుల కయ్యే డబ్బులను ఉపాధ్యాయులు అందరూ కలిసి భరించాలని నిర్ణయించాం అని, యాభై వేల రూపాయలు రాముడికి అందించారు.

రాముడు చాలా సంతోషించాడు. వెంటనే ఉపాధ్యాయులకు పాదాభివందనం చేసి మీరు చేసిన మేలు మరువలేనిది అన్నాడు. నేను ప్రతి రోజు పాఠశాలకు వస్తానని పాఠాలు శ్రద్ధగా వింటారు అని మాట ఇచ్చాడు. కష్టపడి బాగా చదివి పదవ తరగతి లో మొదటి స్థానం సాధించాడు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రాముడిని అభినందించి ఉన్నత చదువులకు ఖర్చును భరిస్తాను అన్నాడు.

రాముడు పట్టుదలతో డిగ్రీ పూర్తిచేసి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి, తహసిల్దార్ ఉద్యోగం సాధించాడు. తను ఇంత గొప్ప వాడిని కావడానికి తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులేనని ఆనందభాష్పాలు రాల్చాడు. వారికి కృతజ్ఞతలు తెలియజేశాడు. ఇప్పుడు తనలాంటి ఎంతో మంది పేద విద్యార్థులక చదువులకయ్యే ఖర్చును భరిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాడు.

నీతి: పట్టుదల ఉంటే కానిది లేదు.

-యాదవరం చంద్రకాంత్ గౌడ్, సిద్దిపేట
9441762105

# బుర్రకథా పితామహుడు నాజర్

## ఫిబ్రవరి 22...నాజర్ వర్ధంతి

ప్రాచీన జానపద కళారూపమైన బుర్రకథకు కొత్త జీవం పోసి, మెరుగులు దిద్ది, ప్రత్యేక ఆహార్యంతో తగిన హావ భావలతో ఎన్నో ప్రదర్శనలిచ్చి బుర్రకథా ప్రక్రియకు విస్తఅత ప్రచారం కల్పించిన బుర్రకథా పితామహుడు నాజర్, నటుడు, ప్రజారచయిత, గాయకుడు. " ఈ గండపెండేరాలూ, ఊరేగింపులూ, సన్మానాలూ, పద్మశ్రీలూ అన్నీ కలిపి, నాకు జనం వేసే ఒక్క ఈలతో సాటి కాదు" అ తన కళను ప్రజా ప్రయోజనాకే అంకితం చేసిన ప్రజా కళాకారుడు. అంగాంగ విన్యాసాల ద్వారా ఆటపాట ద్వారా జాతి మేల్కలిపి ఉ త్తేజపరిచిన గొప్ప ప్రతిభాశాలి షేక్ నాజర్.

నాజర్ ప్రతిభకు ముగ్ధుడైన సినీ సంగీత దర్శకులు సాలూరు రాజేశ్వరరావు సినీరంగంలో స్థిరపడము కోరినా, ఆ లోకం తన లోకం కాదు సవినయంగా చెప్పి, జనపదమే తన పథము బుర్రకథలు చెప్పుకుంటూ జనంతో మమేకమై, జీవితాంతం ప్రజా కళాకారుడిగా కొనసాగిన ప్రజా గాయకుడు నాజర్.

బుర్రకథా పితామహుడుగా పేరొందిన షేక్ నాజర్ (ఫిబ్రవరి 5, 1920 – ఫిబ్రవరి 22, 1997) బుర్రకథా కళాకారుడు, నటుడు, ప్రజా రచయిత, గాయకుడు. పద్మశ్రీ అవార్డు గ్రహీత. గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో ఓ పేద దూదేకులముస్లిం కుటుంబంలో 1920, ఫిబ్రవరి 5 వ తేదీన షేక్ మస్తాన్, బీబాబీలకు దంపతులకు ఝ్మంచారు. నాజరు పూర్తి పేరు "షేక్ నాజరు వలి". మహ్మదీయ సభ పేరిట నాటకా లాడి మంచిపేరు గడించారు. ఆయన కఅష్ణలీలలో దేవకి, శ్రీ కఅష్ణ తులాభారంలో రుక్మిణి, భక్త రామదాసులో ఛాంది వంటి ఆడవేషాలు వేసి మెప్పించారు. పాదుకా పట్టాభిషేకంలో కైకేయి, ఖిల్జీ రాజ్యపతనంలో కమలారాణి పాత్రలు పోషించారు. పాఠశాల స్థాయిలో "ద్రోణ" పాత్రకు జీవం పోశారు. ఆర్యమత సిద్ధాంతం నచ్చి మాంసాహారం మానేశారు. నాస్తికుడయ్యారు.

తెనాలిలోని "బాలరత్న నాటక సమాజం"లో ప్రారంభమైన నాజర్ కథాకథన ప్రస్థానం నాలుగు దశాబ్దాలు సాగింది. కమ్యూనిస్టు పార్టీలోచేరి ప్రజానాట్య మండలి వేదిక ద్వారా పార్టీ సిద్ధాంతాలను కార్యక్రమాలను బుర్రకథల ద్వారా ప్రచారం చేశారు. వీరు 1940వ దశకంలో కమ్యూనిస్టు పార్టీ నెల జీతం మీద కథలు చెప్పించి పల్లెలలో తమ పార్టీ ప్రచారాకి ఉపయోగించు కున్నది. పల్నాటి యుద్ధం, వీరాభిమన్యు, బొబ్బిలి యుద్ధం, అల్లూరి సీతారామరాజు, ప్రహ్లాద, క్రీస్తు, బెంగాల్ కరువు మొదలగు ఇతివఅతాలలో సమకాలీన



రాజకీయాలు జోడించి బుర్రకథలు రూపొందించారు. పద్మశ్రీ నాజర్ జీవిత చరిత్రను అంగడాల వెంకట రమణమూర్తి... పింజారీ అనే పుస్తకంగా ప్రచురించాడు. కొంతకాలం విరసం సభ్యులుగా ఉన్నారు.

అగ్గిరాముడు, బలేబావ, నిలువు దోపిడీ, పెత్తందార్లు, పుట్టిల్లు, మనుషులంతా ఒక్కటే – సిమాల్లో నాజర్ బుర్రకథలు కృస్తాయి. పూల రంగడు సిమాలో "అక్కినే"కి నేర్పించారు. చాలా మందికి ఈ గాంధర్వ విద్య నేర్పారు. ఆయన గళ గాంభీర్యాన్ని, మాధుర్యాన్ని గముంచి, "ఆసామీ" నాటకాన్ని రచించారు. ఆంధ్రనాటక కళాపరిషత్తు పోటీల్లో ఆసామీ నాటకం ప్రథమ బహుమతి పొందింది. నాజర్ ఏడుసార్లు జైలు జీవితాన్ని అనుభవించారు.

ఆంధ్రనాటక అకాడమీ 1981లో "ఉత్తమ కళాకారుడు" అవార్డుతో సత్కరించింది. 1986 లో భారత ప్రభుత్వం "పద్మశ్రీ" బిరుదుతో నాజరును సత్కరించింది. రంగస్థల మహానటుడు బళ్లారి రాఘవా చార్యులు, నాజరు బుర్రకథ మి అమితానందంతో బళ్లారికి ఆహ్వానించడం, మద్రాసులో ప్రదర్శన చూచిన గోవిందరాజుల సుబ్బారావు నాజరు అభినందిస్తూ కౌగిలించు కోవడం, ప్రముఖ పాత్రికేయుడు కె. అబ్బాస్ నాజరును "ఆంధ్ర అమరషేక్" అ అభివర్ణించడం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నాజరు ప్రజా భాషకు ముగ్ధుడై "నా బిడ్డడు ఎంత ఎదిగిపోయాడో" అ ఆలింగనం చేసుకోవడం, నాజరు లోప కళా ప్రతిభకు తిరుగులే నిదర్శనాలు.

"నాటకాల్లో బుర్రకథ బ్రహ్మ నాజర్ దగ్గర శిక్షణ తీసుకోవటం నా నట జీవితాకి పట్టం కట్టింది" అ ప్రముఖ నటి జమున వ్యాఖ్యానించారు. గుంటూరుకు ఎన్‌టిఆర్ వచ్చినప్పుడు "నేను మీ అభిమాు" అ నాజర్ చెపితే... "నేను మీ ఫాన్‌ను" అ ఎన్‌టిఆర్ చెప్పి అందరినీ ఆనంద పరిచారు.

"హరికథకు ఆదిభట్ల ఎలాంటివాడో బుర్రకథకు నాజర్ అలాంటివాడు" అ ముదిగొండ శివప్రసాద్ తదితర ప్రముఖుల అభిప్రాయాలు ఉంటే నాజర్ గొప్పతనం స్పష్టం అవుతున్నది. కటిక పేదరికాన్ని మరణించే వరకు అనుభవించిన నాజర్ 1997, ఫిబ్రవరి 22 న అంగలూరులో మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఎడాపెడా విద్యుత్ కోతలతో ఇక్కట్లు

**నష్టాల ముసుగులో ప్లాంట్ల ప్రయివేటీకరణ**
**మండిపడుతున్న లెఫ్ట్ పార్టీల నేతలు**

విజయవాడ,ఫిబ్రవరి21 : ఒక్కోసారి విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల గృహోపకరణాలు పాడైపోతున్నాయి. కొవిడ్ ప్రభావంతో ఇంటినుంచే పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కరెంట్ కోతలతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అనధికార విద్యుత్ కోతలపై వినియోగదారులు విద్యుత్ కార్యాలయాలకు, ఫీజ్ కాల్ ఆఫీసుకు ఫోన్‌చేసినా సరైన సమాధానం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజూ 2 నుంచి 3 గంటలపాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా అనధికార విద్యుత్ కోతను విధిస్తున్నారు. పగటిపూట నాలుగైదు దఫాలే కాకుండా రాత్రి 10గంటలలోపు రెండు గంటలపాటు విద్యుత్ కోత ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. పేదలకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయాలనే దుర్మార్గపు కుట్ర ఇందులో దాగి వుందని లెఫ్ట్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపులకు విద్యుత్ మీటర్లు ఇప్పటికే రాష్ట్రమంతా బిగిస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రాబోయే కాలంలో ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించినా ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలు భరిస్తుందనే మాటలు ఎంతో కాలం చెల్లవు. విద్యుత్ ఉత్పత్తి చేసే జెన్‌కోలు, డిస్కంల ప్రయివేటీకరణ జరిగితే దాని దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలావుంటే నెల్లూరు జిల్లాలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ అత్యాధునికమైన సూపర్ క్రిటికల్ సాంకేతిక నైపుణ్యంతో నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జెన్‌కో సంస్థ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తున్నది. మరో 800 మెగావాట్ల ఉ త్పత్తి సామర్థ్యంతో యూనిట్-3 నిర్మాణం 90 శాతం పూర్తి అయ్యింది. రూ.21 వేల కోట్లు పెట్టుబడి వ్యయంతో 1490 ఎకరాల్లో నిర్మించిన ఈ థర్మల్ ప్లాంటులో ఇంజనీర్లతో సహా అన్ని రకాల కార్మికులు 1810 మంది పనిచేస్తున్నారు. థర్మల్ ప్లాంటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు చౌకగా భూములిచ్చి త్యాగం చేశారు. ఇటువంటి భారీ కీలకరంగ పరిశ్రమను ప్రయివేటుకు 25 సంవత్సరాలకు లీజుకు ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించడం...స్థానిక ప్రజలు, కార్మికులు, రాష్ట్ర ప్రయోజనాలకు పూర్తి వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం థర్మల్ ప్లాంటును అదానీ గ్రూపుకి అప్పగించాలనే నిర్ణయం చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కృష్ణపట్నం పోర్టును సొంతం చేసుకున్న 'అదానీ గ్రూపు'నకు ఇప్పుడు థర్మల్ ప్లాంటుపై కన్నుపడింది. చుట్టూ అనేక ప్రయివేటు థర్మల్ ప్లాంట్లు ఉన్నా, లాభాలు బాగా వచ్చే దామోదరం సంజీవయ్య పవర్ ప్లాంట్‌నే కైవసం చేసుకోవ డానికి ఉత్సాహం చూపిస్తున్నట్లుసమచారం. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌కు నష్టాలు వస్తున్నాయనే పేరుతో ప్రయివేటుకు అప్పగించాలనడం దారుణం అని ప్రజలు, విపక్షాలు విమర్శిస్తు న్నాయి. అత్యంత ఆధునికమైన థర్మల్ ఎ÷-లాంటును కారుచౌకగా ప్రయివేటుకు కట్టబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండిపడుతున్నారు. మొదట ఈ థర్మల్ ప్లాంట్‌ను ప్రయివేటుకు ఇచ్చి, ఆ తర్వాత విజయవాడ, ఆర్‌టిపిపి ప్లాంట్లనూ ప్రయివేటుపరం చెయ్యాలన్నది సర్కారు యోచనగా వుంది. ఇకపై ప్రైవేటు థర్మల్ ప్లాంట్లు ఇంకా యూనిట్ ఛార్జీలు పెంచడం ఖాయమని అంటున్నారు. దానివల్ల రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాలు పడతాయి. రాష్ట్రంలో మూడు డిస్కంలకు గత సంవత్సరం రూ.10045.61 వేల కోట్లు నష్టాలు వచ్చాయి. విద్యుత్ చార్జీలు పెంచాలని ఈ సంవత్సరం డిస్కాంలు ఇఆర్‌సి ముందు ప్రతిపాదించాయి. రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు కొరతను సృష్టించి నష్టాలు వస్తున్నాయని నెపం వేస్తున్నదని టిడిపి ఆరోపిస్తోంది. ప్రభుత్వం తరపున డిస్కంలు ఇచ్చే ఆర్డర్‌ను బట్టి విద్యుత్ ఉత్పత్తి చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ విధానాల్లో భాగంగా జెన్‌కోలో అత్యంత అధునాతన మైన శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంటును ప్రయివేటుకు అప్పజెప్పాలనే నిర్ణయానికి వచ్చింది. ఒకవైపు అత్యంత ఎక్కువ ధరలకు బయట ప్రయివేటువారి నుండి విద్యుత్‌ను కొంటూ...రాష్ట్ర ప్రభుత్వం చేతిలోని ఒక భారీ విద్యుత్ కర్మాగారాన్ని ప్రయివేటుకు అప్పజెప్పడం వల్ల...ప్రజలపై రాబోయే కాలంలో భారాలు తీవ్రంగా పడతాయి.

# నేటినుంచి శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**మార్చి 4 వరకు 11రోజులపాటు ఉత్సవాలు**
**నేడు ధ్వజారోహణతో ఉత్సవాలకు అంకురార్పణ**

శ్రీశైలం,ఫిబ్రవరి21 : శ్రీశైలంలో నేటినుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. మంగళవారం నుంచి మార్చి 4వ తేదీ వరకు 11 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు కొనసాగ నున్నాయి. ఉదయం 9 గంటలకు బ్రహ్మోత్సవాల ప్రారంభ పూజలు నిర్వహించనున్నారు. ఈ నెల 23 నుంచి స్వామి అమ్మవార్లకు వాహన సేవలు, గ్రామోత్సవాలు నిర్వహించనున్నారు. ఉ త్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతి ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో దర్శనం టికెట్లు అందుబాటులో ఉంటాయని ఈవో లవన్న తెలిపారు.

ఆన్‌లైన్‌లో రూ. 500 అతి శీఘ్ర దర్శనం, రూ. 200 శీఘ్ర దర్శనం, ఉచిత దర్శనం టికెట్లు పొందొచ్చని పేర్కొన్నారు. తొలిరోజు 22న ధ్వజారోహణ, 23న స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు భృంగివాహన సేవ, 24న హంసవాహన సేవ, 25న మయూర వాహన సేవ, 26న రావణవాహన సేవ, 27న పుష్పపల్లకి సేవ, 28న గజవాహన సేవ, మార్చి 1న నందివాహన సేవ జరగనున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 1 రాత్రి పది గంటలకు లింగోద్భవకాల మహన్యా సపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ, రాత్రి 12గంటలకు కల్యాణోత్సవ క్రతువును చేపట్టనున్నారు. 2న సాయంత్రం 4.30గంటలకు రథోత్సవం, 8.00 తెప్పోత్సవాలను నిర్వహించనున్నారు. 3న ఉ త్సవాలకు పూర్ణాహుతి పలుకుతారు. ఉ త్సవాల్లో చివరి రోజైన మార్చి 4న రాత్రి 7.30గంటలకు అశ్వ వాహన సేవ, 8గంటలకు పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవలు ఉంటాయి. సంప్రదాయం ప్రకారం పలు పుణ్యక్షేత్రాల నుంచి స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పిస్తారు. ఈ నెల 22న శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం, 24న విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, 25న కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక దేవస్థానం, తిరుమల తిరుపతి దేవస్థానం, 26న రాష్ట్ర ప్రభుత్వంచే పట్టువస్త్రాలను సమర్పిస్తారు. కొవిడ్ నేపథ్యంలో రెండేళ్లుగా భక్తులు పెద్దసంఖ్య లో రాలేకపోయారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు భారీగా రావచ్చని దేవస్థానం అధికారులు భావించి ముందస్తు చర్యలు చేపట్టారు. పాతాళ గంగ వద్ద షవర్లను ఏర్పాటు చేయడంతో పాటు మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, మరుగు దొడ్లను అందుబాటులోకి తెచ్చారు. పాదయాత్ర భక్తులకు లోటు రానివ్వ కుండా సౌకర్యాలను కల్పిస్తున్నారు. భక్తులకు మూడు క్యూలైన్ల ద్వారా దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. ఇరుముడి సమర్పించేం దుకు తరలివచ్చే శివస్వాములకు ప్రత్యేక క్యూలైన ఉంచారు. క్షేత్రాన్ని విద్యుత్, పుష్పాలంకరణతో సుందరీకరించారు. ప్రధాన వీధులు, కూడళ్ల వద్ద స్వాగత తోరణాలతో అలంకరించారు. 11రోజులు పాటు సాగే బ్రహ్మోత్సవాలు ఎలాంటి లోపాలు తలెత్తకూడదని ఈవో ఎస్.లవన్న అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల్లో స్పర్శదర్శనాన్ని నిలిపివేస్తూ అధికారులు నిర్ణయించారు. తొలుత ఈ నెల 21 వరకు స్పర్శదర్శనానికి వెసులుబాటు కల్పించారు. అయితే ఆదివారం స్పర్శదర్శనానికి భక్తులు పోటెత్తారు. రూ.500 చెల్లించి టికెట్లు పొందినప్పటికీ వారికి దర్శనం లేకపోవడంతో భక్తులు అధికారులను నిలదీశారు. భక్తుల రద్దీ పెరగడంతో స్పర్శదర్శనాన్ని అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. శివస్వాములకు సోమవారం వరకు అవకాశం ఇచ్చారు. బ్రహ్మోత్సవాల అనంతరం మార్చి 5 నుంచి స్పర్శదర్శనాన్ని యథావిధిగా కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఏపీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి

# హఠాన్మరణం

మొదటిపేజీ తరువాయి..

వచ్చేటప్పటికే గౌతమ్ పరిస్థితి తీవ్ర విషమంగా ఉందని అపోలో ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. దీంతో అత్యవసర చికిత్స అందించినప్పటికీ ప్రాణం నిలబడలేదు. ఆయన మరణించారన్న విషయాన్ని గౌతమ్ భార్యకు అపోలో వైద్యులు సమాచారం ఇచ్చారు. వారం రోజుల పాటు దుబాయ్ పర్యటన ముగించుకొని ఆదివారం గౌతమ్ హైదరాబాద్‌కు వచ్చారు. గౌతమ్రెడ్డి ఇకలేరన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఆయన హఠాన్మరణంతో అభిమానులు, వైసీపీ కార్యకర్తలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గౌతమ్ మృతిపట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కేబినెట్ మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైసీపీ నేతలు ప్రగాఢ సంతాపం తెలిపారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 46లోని మంత్రి గౌతమ్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన భౌతికగాయానికి జగన్ నివాళులర్పించి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం మంత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు



పేర్కొన్నారు. ఇదిలావుంటే ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు మంత్రులు, ఎంపిలు,రాజకీయ ప్రముఖులు వెళ్లి నివాళి అర్పించారు. చంద్రబాబుకూడా వెళ్లి నివాళి అర్పించారు. మంగళవారం ఉదయం ఎయిర్ అంబులెన్స్ లో గౌతమ్ రెడ్డి భౌతిక కాయాన్ని ఎపికి తరలించనున్నారు. నెల్లూరులో ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచనున్నారు. బుధవారం ఉదయం నెల్లూరు నుంచి బ్రాహ్మణపల్లికి అంతిమయాత్ర నిర్వహించి మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. గౌతమ్ రెడ్డి అంత్యక్రియల్లో సిఎం జగన్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది.గౌతమ్‌రెడ్డి మరణం జీర్ణించుకోలేనిదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని గౌతమ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రభుత్వానికి గౌరవం తెచ్చారన్నారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు. గౌతమ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు సజ్జల తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. మంగళవారం ఉదయం నెల్లూరుకు గౌతమ్‌రెడ్డి భౌతికకాయాన్ని తరలిస్తామని, బుధవారం స్వగ్రామంలో గౌతమ్‌రెడ్డి అంత్యక్రియలు జరుగుతాయని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. గౌతం రెడ్డి మరణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తీరని లోటని ఏపీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి పెట్టుబడులు తీసుకురావాలని ఇటీవల దుబాయ్ వెళ్ళాడని, ఎప్పుడు హైదరాబాద్ వచ్చిన ఆప్యాయంగా రీసివ్ చేసుకునే వ్యక్తిన్నారు. ఈరోజు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమన్నారు. బుధవారం రోజు నెల్లూరు తన సొంత గ్రామం బ్రాహ్మణపల్లి లో అంత్యక్రియలు జరుగుతాయని, ప్రత్యేక హెలికాప్టర్ కోసం ఆర్మీ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. మంగళవారం నెల్లూరుకు గౌతంరెడ్డి పార్థివదేహాన్ని తరలిస్తామని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో గౌతం రెడ్డి అంత్యక్రియలు జరుగుతాయన్నారు. మంత్రి గౌతమ్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. ప్రస్తుతం గౌతమ్‌రెడ్డి పార్థివదేహం జూబ్లిహిల్స్‌లో ఆయన నివాసం ఉంచారు. అయితే గౌతమ్‌రెడ్డి అంత్యక్రియలు నెల్లూరు జిల్లా బ్రాహ్మణపల్లిలో నిర్వహించాలని కుటుంబసభ్యులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో సోమవారం నెల్లూరుకి ఎయిర్ అంబులెన్స్‌లో గౌతమ్‌రెడ్డి భౌతికకాయం తీసుకెళ్తారు. రేపు నెల్లూరులో ప్రజల సందర్శనార్థం భౌతికకాయం ఉంచుతారు. బుధవారం ఉదయం నెల్లూరు నుంచి బ్రాహ్మణపల్లికి అంతిమయాత్ర జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం బ్రాహ్మణపల్లిలో అంత్యక్రియలు నిర్వహిస్తారు. అంత్యక్రియల్లో సీఎం జగన్, మంత్రులు, వైసీపీ నేతలు పాల్గొననున్నారు. గౌతమ్‌రెడ్డి 1971 నవంబర్ 2న జన్మించారు. గౌతమ్‌రెడ్డి స్వగ్రామం నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి. ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్ యూనివర్సిటీ ఆయన ఎమ్మెస్సీ చేశారు. ఈయన తండ్రి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి. 2014 అసెంబ్లీ ఎన్నికలతో రాజకీయ రంగప్రవేశం చేసిన గౌతమ్.. తొలిసారి ఆత్మకూరు నియోజక వర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కూడా ఆయన ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైసీపీ గెలవడంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. మేకపాటికి కేబినెట్‌లో చోటిచ్చారు. ప్రస్తుతం పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రిగా గౌతమ్ ఉన్నారు. ఇటీవలే కరోనా బారిన పడిన మేకపాటి కోలుకున్నారు. పోస్ట్ కొవిడ్ పరిణామాలే గుండెపోటుకు కారణమని తెలుస్తోంది.

మేకపాటి గౌతమ్ రెడ్డి భౌతికకాయాన్ని అపోలో ఆస్పత్రి నుంచి జూబ్లీహిల్స్‌లోని నివాసానికి తీసుకు వచ్చారు. పలువురు రాజకీయ ప్రముఖులు, నేతలు... గౌతమ్ రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి నివాళుర్పించారు. సాయంత్రం వరకూ ప్రజలు, అభిమానుల సందర్శనార్థం భౌతికకాయాన్ని జూబ్లీహిల్స్ లోని మంత్రి నివాసంలో ఉంచనున్నారు. మంగగళవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మంత్రి నివాసానికి భౌతికకాయాన్ని తరలిస్తారు. అమెరికాలో ఉన్న మంత్రి కుమారుడు మంగళవారం నాటికి ఇండియా రానున్నట్లు సమాచారం. బుధవారం నెల్లూరులోనే మేకపాటి గౌతమ్‌రెడ్డి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. ఏపీ మంత్రి గౌతమ్ రెడ్డి మృతిపట్ల ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయడు తీవ్రవిచారం వ్యక్తం చేశారు. గౌతమ్ రెడ్డి ఎంతో సౌమ్యులు, సంస్కార వంతులని, ప్రజా సమస్యల పట్ల అవగాహన, చేసే పనిపట్ల నిబద్ధత కల్గిన వ్యక్తి అని వెంకయ్య నాయుడు కొనియాడారు. 'గౌతమ్ రెడ్డి తాత సమయం నుంచి వారి కుటుంబంతో సాన్నిహిత్యం ఉంది. గౌతమ్ రెడ్డి నేనంటే ఎంతో అభిమానం చూపేవారు. అలాంటి వ్యక్తి చిన్న వయసులోనే దూరం కావడం బాధాకరం. గౌతమ్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాను' అని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం పట్ల గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంత్రిగా గౌతమ్ రెడ్డి రాష్ట్రానికి విశేష సేవలు అందించార న్నారు. ఇంత చిన్న వయస్సులో మృతి చెందడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గౌతమ్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని... కుటుంబ సభ్యులకు గవర్నర్ బిశ్వభూషన్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గౌతమ్‌రెడ్డి తనకు తొలినాళ్ల నుంచి సుపరిచితుడైన యువ నాయకుడుగా పేర్కొన్నారు. ఈ విషాద ఘటనపై జగన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన యువ మంత్రివర్గ సహచరుడిని కోల్పోవడం మాటల్లో చెప్పలేనంత బాధను కలిగించిదన్నారు. భారమైన హృదయంతో ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని జగన్ తెలియజేశారు.ఏపీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి మృతి పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు సంతాపం తెలియజేశారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి మృతి కలచి వేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న మేకపాటి మృతి బాధాకరమని అన్నారు. మేకపాటి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. గౌతమ్‌రెడ్డి కుటుంబ సభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి మరణ వార్త తెలిసిన వెంటనే ఆయన సొంత జిల్లా నెల్లూరు విషాదంలో మునిగిపోయింది. ఆయనమరణవార్తను తెలుసుకుని ప్రజలు కన్నీరుమున్నీర య్యారు. ఇది కలానిజమా అన్న సందేహం నుంచి బయటపడలేదు. అభిమానులు, కార్యకర్తలు, స్నేహితులు మేకపాటి గెస్టు హౌస్‌కు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. రాజకీయాల్లో గౌతమ్ రెడ్డి లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారన్నారు. ఆయన వద్దకు ఎవరు వచ్చినా సహాయం చేసేవారని, అటువంటి వ్యక్తి లేకపోవడం చాలా బాధాకరమన్నారు. దుబాయ్ పర్యటన ముగిసిన తర్వాత వచ్చిన ఆయన ఏపీకి పరిశ్రమలు వస్తాయని తెలిపారన్నారు. అంతలోనే ఇలా జరగడం నెల్లూరు జిల్లాకు, పార్టీకి తీరని లోటని అన్నారు. ఏపీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి గుండెపోటుతో – హైదరాబాద్ లో మృతి చెందారన్న వార్త నమ్మలేకున్నానని–వివాద రహితుడు,మృదు స్వభావి అయిన గౌతమ్ పిన్న వయసులో హఠాత్మరణం పొందడం..చాలా బాధాకరంగా వుందని మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. యువనేత మేకపాటి గౌతమ్ రెడ్డి మృతిపై నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సోమవారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న గౌతమ్ రెడ్డి అకాల మృతి తనను ఎంతగానో కలచివేసిందని బాధను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ కార్యక్రమం చేపట్టినా దాన్ని ఒక క్రమపద్ధతిలో చేస్తూ గౌతమ్ రెడ్డి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో అక్కడి ప్రజలకు తీరని లోటు అన్నారు. తనకు ఆయనతో ఎంతో ఆత్మీయత ఉందని, వ్యక్తిగతంగా తనకు ఎంతో లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. మేకపాటి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. మంత్రి గౌతమ్ రెడ్డి మృతి పట్ల మంత్రులు పలువురు నేతలు తీవ్ర దదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతికి మంత్రి పేర్నినాని సంతాపం వ్యక్తం చేశారు. గౌతమ్ రెడ్డి హఠాన్మరణంతో షాక్‌కు గురయ్యామన్నారు. మేకపాటి గౌతమ్ తనకు మంచి స్నేహితుడని.. ఆయన మరణం రాష్ట్రానికికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. చిన్న వయసులో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా తన మార్క్ చూపించారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని కోరుతున్నానని.. వారి కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతిని పేర్ని నాని తెలియజేశారు. గౌతమ్ రెడ్డి హఠాన్మరణం పట్ల రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## తెరాస జాతీయ నాయకురాలిగా

# కవిత

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి మార్పు ఉండవచ్చు ప్రచారం జరుగుతుంది. కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేసి, కెసిఆర్ జాతీయ రాజకీయాలలోకి వెలుతారనే ప్రచారం జరుగుతుంది. కానీ ఈ విషయంలో కెసిఆర్ ఆలోచనలు ఏమిటో ఎవరికి తెలియవు. అన్నీ ప్రగతిభవన్ నుండి వస్తున్న కర్ణాకర్ణి వార్తలుగానే చెప్పుకోవచ్చు. నిన్నటి మహారాష్ట్ర పర్యటనలో ఆయన వెంట నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఏమి జోగిపల్లి సంతోష్ కుమార్ వెంట ఉండడం కూడా రాజకియ వర్గాలలో అనేక విశ్లేషణలకు, వ్యాఖ్యలకు తావిస్తుంది.



ఒకే కుటుంభం నుండి నలుగురు వ్యక్తులు అధికారం పంచుకొంటే, రాష్ట్రంలో మిగతా వారి పరిస్థితి ఏమిటు, కాంగ్రెస్ దారిలోనే తెరాస వెళుతుందనే అపప్రదను తొలగించడాకి కెసిఆర్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో కేటీఆర్ ఉంటే, కేంద్ర రాజకీయాలలో కవిత, సంతోష్ కుమార్ లను తన వెంట తీసుకెళ్లడంతో ఇక్కడ రాజకియ సమతౌల్యాన్ని ఏర్పరచాలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ సభ్యురాలిగా కూడా కల్వకుంట్ల కవిత గతంలో ఎంతో హుందాగా, ఆరితేరిన పార్లమెంటేరియన్ గా వ్యవహరించిన అనుభవం ఉంది. తెలుగుతో పాటు ఇంగ్లీష్, హింది భాషలల కూడా పట్టు ఉన్న కవిత ను జాతీయ రాజకీయాలలోకి మళ్ళించడం ద్వారా, ఆమెకు జాతీయ గుర్తింపు ఇచ్చినట్లుగా ఉంటుందనే ఆలోచనలో అధినేత ఉన్నట్లుగా వినబడుతుంది.

### జాతీయ మహిళా విభాగంలో ప్రధాన పాత్ర

ఇటీవల కారనాటకలో ప్రారంభం అయిన హిజాబ్ సమస్యను కూడా కవిత తనదైన శైలిలో ఖండించారు. జాతీయ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో హిజాబ్ ముస్లిం స్త్రీల హక్కు అంటూ చెప్పారు. అలాగే స్త్రీలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలు, హిందూ స్త్రీలయినా, తమకు నచ్చిన రీతిలో ఉంటారు, మత్తాన్ని సూచించే చిహ్నాలను దరించడం, ధరంచకపోవడం అనేది స్త్రీల స్వేచ్ఛకు సంబందించిన అంశాము, ఇలాంటి వాటిపై ఎలాంటి నిరభండాలు ఉండవద్దు చెప్పుకొచ్చారు. ఈ వీడియో దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. వివిధ రాష్ట్రాలలో పలు ముస్లిం నాయకులు కూడా ఒక ముఖ్యమంత్రి కూతురు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ప్రస్తుత ఎమ్మెల్సీ ఇలా స్త్రీల స్వేచ్ఛా గురించిమాటలుడుతూ, ముస్లిం యువతులు కట్టుకొనే హిజాబ్ ను సమర్థించడ్ని తమ ప్రశంగాలలో, విడియోలలో పేర్కొంటున్నారు. ఎంతో ముందు చూపుతో, జాతీయ రాజకీయాలలోకి వెళ్లాలనే ఉద్దేశ్యంతోనే ఈ వ్యాఖ్యలు చేసినట్లు చెప్పుకొంటున్నారు.

పశ్చిమ బెంగాల్ లో తఅణమూల్ ఎం.పీ మహువా మొయిత్ర, మహారాష్ట్ర నుండి ఎం.పీ ఎమ్.పి సుప్రియా సులె, తమిళనాడు లో డీఎంకే అధినేత సహోదరి, ఎంపీ కుమోళి లతో పూర్వ పరిచయం ఉన్న కల్వకుంట్ల కవిత రేపు జాతీయ రాజకీయాలలో మహిళా నాయకురాల్ల మరింత సమన్వయంగా నిర్వహించడాకి కూడా అవకాశం ఉంటుందనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అదికాకుండా, ప్రతిపక్ష ప్రాంతీయ పార్టీల సమాఖ్య కు మహిళా విభాగంలో జాతీయ స్థాయి సమన్వయ కర్తగా కల్వకుంట్ల కవితను ఉంచాలు కూడా కెసిఆర్ భాయివ్ప్నున్నాట్లు అనుకొంటున్నారు.

బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో సమాన్వయ పరుచుకో, మహిళా నాయకులందరి ఏకదాటిపై నడిపించగల సత్తా, నైపుణ్యం, ఓర్పు కవితకు ఉన్నాయు, గతంలో పార్లమెంట్ సభ్యురాలిగా వివిధ రాష్ట్రాలలో చేసిన పర్యటనలు, ఏం పి లతో ఉన్న సాహిత్యం, ఆమె లో ఉన్న మాటకారి తనం, సమయస్ఫూర్తి , చాకచక్యం ప్రాంతీయ పార్టీ నాయకులను కూడగట్టడంలో లాభిస్తుందు భావిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ సంస్కఅతిలో భాగమైన బతకమ్మను పెద్దయెత్తున ఉద్యమ ఊపిరిగా వాడుకోవడంలో కవిత చూపిన చొరవ, వేసిన ప్రణాళికలు అందరికీ తెలిసినవే. ప్రాంతీయ సంస్కఅతిు, అంతర్జాతీయ సంస్కఅతిగా మార్చడంలో, గుర్తింపు తేవడంలో కవిత నేర్పరి అు, అలాగే రేపటి ఫ్రంట్ లో మత్తాన్ని నమ్ముకొన్న బిజెపి పార్టీకి వ్యతిరేకంగా, సంస్కఅతి–సంప్రదాయాలలో ఏకత్వాన్ని ముందుకు తేవడంలో ఈమె ప్రధాన పాత్ర పోషించే ఆవకాశం కూడా ఉందు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

### జాతీయ రాజకీయల్లాలో డీఎంకే దారిలో తెరాస

ఏమో, రేపటి భవిష్యత్ ను ఎవరు ఖచ్చితంగా ఊహించగలరు. కెసిఆర్ ప్రారంభించిన ఈ ప్రతిపక్షాల ఐక్యతకూటమి విజయవంతం అయితే, రాజకీయ కారణాల వల్ల కెసిఆర్ ప్రధాన మంత్రి పదవి దక్కించుకొు పరిస్థితులలో సాధారణ మంత్రిగా మాత్రం ఉండలేదనేది వాస్తవం. ఆయన తరపున కేంద్రంలో చక్రం తిప్పడాకి కల్వకుంట్ల కవిత ముందుండాలనే ఆమెను కేంద్ర రాజకీయల్కు పంపాలు కెసిఆర్ ఆలోచిస్తున్నట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకవేళ రాష్ట్రంలో కేటీఆర్ మంత్రి వర్గం అంటూ ఏర్పడితే, అందులో కేటీఆర్ తో పాటు కవితను మంత్రిగా చేయడం సాధ్యం కాకపోవచ్చనే సమాచారం ముందునుండేఈ రాష్ట్రంలో చక్కర్లు కొడుతుంది. తమిళనాడులో అనుసరించిన విధానం, అంటే, కరుణాధి తన తనయుడు స్టాలిన్ ను రాష్ట్ర రాజకీయాల్లో ఉంచి, కూతురు కుమోలి ని జాతీయ రాజకీయాల్లోకి పంపాడు. ఇద్దరికీ సమాన రాజకీయ ప్రాతిధ్యం దొరికేటట్లు, పార్టీలో ఇద్దరికీ సమగౌరవం దొరికేటట్లు వ్యవహరించాడు. రాజకీయాలలో బందుత్వాలకంటే, అధికారమే ప్రధానం అనే విషయం అందరికీ తెలుసు. అధికారం కొరకు ఎంతటి బంధాన్నైనా తెంచుకోవడాకి వెనుకాదు రాజకీయ క్రీడలు మన రాష్ట్రంలోనే కాదు, దేశంలో దాదాపు అన్నీ రాష్ట్రాలలో ఉన్నాయి. అలాంటి సంఘటనలు జరగకుండా,కెసిఆర్ మొదటినుండే తెరాసలో,కేటీఆర్–కవితల మధ్య, హరీష్ రావు– సంతోష్ కుమార్ ల మధ్య సమతూకాన్ని నెలకొల్పే ప్రయత్నాలు చేస్తున్నారు. సమయానుకూలంగా, సమస్యను బట్టి ఒక్కోసారి ఒక్కరికీ ప్రాధాన్యత పెరిగినట్లు కనబడినా, అదంతా కెసిఆర్ రాజకీయ వ్యూహంలో భాగమనే చెప్పుకోవాల్ని విశ్లేషకులు అంటున్నారు. మొత్తాకి రాష్ట్రంలో రాజకీయ సమతూకం దెబ్బతినకుండా, రాష్ట్ర–జాతీయ రాజకీయాలలో డి ఏం కె లా తెరాసను నిలబెట్టాలనేదే కెసిఆర్ ఆలోచన అు, దానికి తగ్గట్టుగానే కొత్త వ్యూహాలు రచిస్తున్నట్లుగా చెప్పుకొంటున్నారు.

## ప్రమాణం చేసిన పలువురు ఎమ్మెల్సీలు

### అభినందనలు తెలిపిన వేముల తదితరులు



హైదరాబాద్,ఫిబ్రవరి21: స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులుగా ఇటీవల ఎన్నికైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, టీ భానుప్రసాద్, ఎంసీ కోటిరెడ్డి, దండే విఠల్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. వీరి చేత మండలిలోని తన చాంబర్‌లో చైర్మన్ ప్రొటెం సయ్యద్ అమిను ల్‌హసన్‌జాఫ్రీ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, ఇంద్రకరణ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం చేసిన నలుగురు ఎమ్మెల్సీలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుభాకాంక్షలు తెలిపారు.

## బడ్జెట్‌లో బీసీలకు 10వేల కోట్లు కేటాయించాలి

### మంత్రి గంగులను కలసి కోరిన కృష్ణయ్య

హైదరాబాద్,ఫిబ్రవరి21: ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడి రాష్ట్ర బడ్జెట్‌లో బిసిలకు పది వేల కోట్లకు కేటాయించడానికి కృషి చేస్తామని బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. శాసనసభలో త్వరలో ప్రవేశపెట్టే 2022 రాష్ట్ర బ్జడెట్‌లో బిసి సంక్షేమానికి పది వేల కోట్ల కేటాయించాలని మంత్రిని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. సోమవారం మంత్రిని కలిసి ఆయన చర్చలు జరిపారు. బ్జడెట్లో బిసి కార్పొరేషన్‌కు సబ్సిడీ రుణాల కోసం రూ.5వేల కోట్ల బ్జడెట్ కేటాయించాలి. పెండింగ్‌లో ఉన్న వేలాది దరఖాస్తుదారులకు వెంటనే సబ్సిడీ రుణాలు అందజేయాలని కోరారు. ఎంబిసి కార్పొరేషన్‌కు రూ.2వేల కోట్లు కేటాయించాలి. 12 బిసి కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో రూ.2వేల కోట్లు కేటాయించాలని కృష్ణయ్య కోరారు. బిసిల డిమాండ్లను మంత్రికి ఆయన వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిసి కార్పొరేషన్లకు, బిసి కుల ఫెడరేషన్లకు ఈ దఫా బ్జడెట్ కేటాయించి సబ్సిడీ రుణాలు ఇస్తామన్నారు. హాస్టళ్లు, గురుకులాలకు అన్ని సౌకర్యాలు ఒకే విధంగా ఇస్తామని బిసి కాలేజి హాస్టళ్లకు పాకెట్ మనీ మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ చర్చలలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జిల్లపల్లి అంజి, ఎం.పృథ్వీగౌడ్, సి.రాజేందర్ ముదిరాజ్, చరణ్ యాదవ్, లక్ష్మణ్‌యాదవ్, అనంతయ్య పాల్గొన్నారు.

### మావోయిస్టులకు పేలుడు పదార్థాలు సరఫరా

### నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు

ముంబై,ఫిబ్రవరి21(ఆర్ఎన్): మావోయిస్టులకు పేలుడు పదార్థాలు సరఫరా చేస్తున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే..మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా అహెరా తాలూకా దామరంచ్ పోలీస్ స్టేషన్ పరిధి బంగారంపేటలో పేలుడు పదార్థాలు తీసుకెళ్తున్న నలుగురు వ్యక్తులను ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోకరి కోసం గాలిస్తున్నారు.

అహెరి ఎస్ఐ సచిన్ దోడకే వివరాల ప్రకారం.. బంగారంపేటలో పేలుడు పదార్థాలు ఉన్నాయనే పక్కా సమాచారంతో క్యూఆర్టీ (క్విక్ రెస్పాన్స్ టీం) బృందం సహాయంతో ఓ ఇంట్లో దాడి చేశారు. నిల్వ ఉంచిన పది కా÷–టంగ÷క్స్ వైరు బండిళ్లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన కాశీనాథ్ అలియాస్ రవి ముల్లగావడే(24), సాధు లచ్చతలండి (30) లతోపాటు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా ఆసిఫ్ నగర్, ఎన్టీఆర్ కాలనీలకు చెందిన రాజగోపాల్ సల్ల(31), మహ్మద్ కాశిం షద్దుల్లాలను అదుపులోకి తీసుకున్నారు. బంగారాంపేటకు చెందిన చోటు అలియాస్ శీను ముల్లగావడే తప్పించుకున్నాడని ఆయన తెలిపారు. ఈ కా÷–దంగ÷క్స్ వైర్లను బీజీఎల్, హ్యాండ్ గ్రనైడ్, ఇతర బాంబులు తయారు చేసేందుకు వినియోగిస్తున్నట్లు వారు వివరించారు.


## తుకుడే గ్యాంగ్‌తో ఎందుకు వెళ్లారు

### జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానంటూ మళ్ళీ కొత్త నాటకం

### సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి21: సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. తుకుడే గ్యాంగ్‌ని కేసీఆర్ ముంబై తీసుకెళ్లడంలో ఆంతర్యమేంటి? అని ప్రశ్నించారు. దేశం నుంచి బయటకు పంపాలి అనే వ్యక్తిని పట్టుకోని ముంబై వెళ్లడంలో ఆంతర్యం ఏంటో చెప్పాలని అన్నారు. దేశ భద్రతను ప్రశ్నించిన వ్యక్తిని కేసీఆర్ వెంటేసుకుని తిరుగుతున్నారని విమర్శించారు. గతంలో ప్రాంతీయ పార్టీలే ముఖ్యం అన్న సీఎం కేసీఆర్.. ఇవ్వాళ జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానంటూ మళ్ళీ కొత్త నాటకానికి తెరలేపారని ఎద్దేవ చేశారు. అవినీతి రహిత ప్రభుత్వం మోడీ నాయకత్వంలో నడుస్తుందని శ్రీశ్రీశ్రీ చిన జీయర్ తెలిపిన విషయాన్ని బండి సంజయ్ గుర్తు చేశారు. మేడారం అభివృద్ధి జరగలేదు కాబట్టే మొఖం చూపించలేఖ వెళ్ళలేదన్నారు. గవర్నర్ మేడారం పర్యటన రోజున నేరుగా సీఎంవో కార్యాలయం నుంచి డైరెక్షన్స్ వచ్చాయని ఆరోపించారు. సీఎం హోదాలో అక్కడికి వెళ్లాల్సిందిపోయి.. అక్కడ మంత్రులు, అధికారులు ఎవరూ వుండొద్దంటూ ఆదేశాలు వెళ్లాయంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీకి వెళదామన్న కేసీఆర్ పిలుపుకి స్పందన కరువైందన్నారు. అభివృద్ధి జరగలేదు కాబట్టే మేడారం జాతరకు కేసీఆర్ ముఖం చాటేశారని చెప్పారు.

గవర్నర్ రాజకీయ నాయకురాలు కాదని.. తొలుత గవర్నర్ చాలా మంచిదని చెప్పిన ముఖ్యమంత్రికి ఇప్పుడేమైందని ప్రశ్నించారు. గవర్నర్ ప్రథమ పౌరురాలని.. ఒక మహిళ అని, అమ్మవారి దర్శనానికి వచ్చారని బండి సంజయ్ తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే జాతీయ రాజకీయాలపై కేసీఆర్ మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ మళ్లీ సీఎం అయినా పూర్తికాలం వుండరని.. కొడుక్కి అప్పగించేస్తారని బండి సంజయ్ జోస్యం చెప్పారు.





## ఘనంగా గ్యార్వీ ఉత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ లోని ఎంసీహెచ్ క్వార్టర్ లల్లో ఆదివారం మైనార్టీ సోదరులు గ్యార్వి షరీఫ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది మైనార్టీ సోదరులు సంప్రదాయబద్దంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహ్మద్ అబ్బాస్, మహ్మద్ జుబేర్, సలీమ్, షేక్ ముజీబ్, షేక్ ఆయూబ్, టీ. ఆర్. ఎస్. మాజీ ప్రెసిడెంట్ కుర్మ లక్ష్మీపతి, ఎంఏ. రజాక్, షేక్ ముక్రం ఖాద్రీ, షేక్ జహాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రత్యేక సమావేశం

**ధర్మపురి ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అదేశాలమేరకు ధర్మపురి పట్టణంలో పారిశుధ్య పనులు మరియు త్రాగు నీటి సరఫరా పై కమీషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్ తో ప్రత్యేక మున్సిపల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ రామన్న,



కమీషనర్ రమేష్, సానిటర్ ఇన్స్పెక్టర్ గంగాధర్, కౌన్సిలర్లు యూనిస్, అశోక్, వేణు, సుధాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. గోదావరి నదిలోని ఘాట్లను మున్సిపల్ సిబ్బంది చే శుభ్రపరచి, పట్టణ ప్రజలకు, దేవస్థానం కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

## నిరాశ్రయులకు బట్టల పంపిణి

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** సిటీలోని ప్రధాన రహదారుల ఫుట్పాత్లపై దుర్భర జీవితం గడుపుతున్న అనాధలకు ఆదివారం స్కై ఫౌండేషన్ నిర్వాహకులు బట్టలను పంపిణీ చేశారు. రోజు, రోజుకి పెరిగిపోతున్న అనాధలు, అభాగ్యుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద వహించి, వారికి తలదాచుకోడానికి ఆశ్రయం,



ఉపాధి కల్పించాలని ఫౌండేషన్ ఆర్గనైజర్స్ ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, వాలంటీర్లు పి.చందన, పి. ప్రవళిక, బి. సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి రోజు పురస్కరించుకొని విద్యార్థులకు స్టేషనరీ వస్తువుల పంపిణి

**జనగామ ఫిబ్రవరి 21(ప్రజామంటలు):** పన్నీరు రాధిక ప్రసాద్ పెళ్లి రోజు సందర్భంగా జనగామ పట్టణంలో స్థానిక ధర్మ కంచ సెకండరీ పాఠశాల సంజయ్ నగర్ ప్రైమరీ పాఠశాలలో దాదాపు 200 మందికి నోట్ బుక్స్ ఎగ్జామ్ ప్యాడ్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్స్, స్టేషనరీ ఐటమ్స్ అందించారు. ఈ సందర్భంగా జనగామ



ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్, జిల్లా విద్యాశాఖ అదికారి రాము, జడ్.పి.పి.ఎస్.ఎస్. స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, సంజయ్ నగర్ ప్రైమరీ పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల రాములు, నరేందర్ గౌడ్ స్కూల్ ఉపాధ్యాయులు బలరాజ్, లింగరెడ్డి, రత్నాకర్, రాములు, మారుతి ప్రసాద్, నీరజ, శ్రీదేవి, సతీష్, ఉపాధ్యాయ బృందం అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు బొట్ల సాయి, మద్దెల కార్తీక్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృబాష దినోత్సవం

**జనగామ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మాతృబాష దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక జనగామ విజయ ఫంక్షన్ హాల్ లో కవి హృదయం సాహిత్య వేదిక, జి. వై. గిరి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాషలో ముచ్చట్లు కార్యక్రమం నిర్వహించారు. కవి, చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నకర్ రెడ్డి




సభాధ్యక్షత వహించగా, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి, జి.వై. గిరి ఫౌండేషన్ చైర్మన్ జి. కృష్ణ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. కవుల అందరు తెలంగాణ భాష యాస తో అనర్గళముగా ముచ్చటించారు. పాల్గొన్న కవులకు అభినందన పత్రాలను అందించారు. ఈ కార్యక్రమానికి అత్మీయ అతిధులుగా సాహిత్య అభిమానులు ప్రజా వైద్యులు డాక్టర్ సి హెచ్ రాజమౌళి, కవులు పొట్టబత్తిని భాస్కర్, అయిలా సోమనర్సింహాచారి, గడ్డం మనోజ్, సాధిక్ అలీ, సాంబరాజు యాదగిరి, గజవెల్లి ప్రతాప్, ఊర సంపత్, మౌనిక, సదానందం ,గాదరి సుధాకర్, చిలుమోజు సాయికిరణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త బైక్ దహనం

### నిందితులను వెంటనే పట్టుకోవాలని మాజీ మంత్రి మర్రి డిమాండ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని న్యూ భోలక్ పూర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీకాంత్ కు చెందిన బైక్ ను గుర్తు తెలియని



వ్యక్తులు దహనం చేయగా ఆదివారం మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి బాధితుడి ఇంటికి వెళ్ళి వివరాలకు అడిగి తెలుసుకున్నారు. మంటల్లో కాలిపోయిన బైక్ను ఆయన పరిశీలించారు. అనంతరం గాంధీనగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మర్రి శశిధర్ రెడ్డి. సీఐ మోహన్ రావును కలిసి ఫిర్యాదు చేశారు. సీసీ టీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, బైక్ కు నిప్పు పెట్టిన నిందితులతో పాటు వారిని ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని కోరారు. 3 రోజుల క్రితం శ్రీకాంత్కు చెందిన ట్రాలీ వాహన అద్దాలను పగల కొట్టిన వారే బైక్ కు నిప్పు పెట్టినట్లు భావిస్తున్నారు. తర్వాత మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ....పోలీసుల అదుపులో ఉన్న అనుమానితుల కాల్ డేటాను తెప్పించి, వాటి వివరాలతో పూర్తి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూస్తాయని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్ళతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. శ్రీకాంత్ కు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని మర్రి శశిధర్ రెడ్డి హెచ్చరించారు. ఆయన వెంట డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుంటి సత్యనారాయణ, కార్యకర్తలు, బాధితుడు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

### పాస్‌పోర్టు ఆఫీస్‌లో ఫొటో ఎగ్జిబిషన్

# ఆజాదీకా అమృత్ మహోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ప్రముఖ తెలుగు



స్వాతంత్ర్య సమర యోధుల గురించి తెలుపుతూ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో (ఆర్.ఒ.బి.), ప్రాంతీయ పాస్ పోర్ట్ కేంద్రం సంయుక్తంగా సికింద్రాబాద్ లోని పాస్ పోర్ట్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఛాయా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనను పత్రికా సమాచార కార్యాలయం (సౌత్ జోన్) డైరెక్టర్ జనరల్ ఎస్. వెంకటేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ.... విదేశీ వ్యవహారాల శాఖ నిర్వహిస్తున్న 'ఆజాదీకా అమృత్ మహోత్సవం' వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవడానికి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 21 నుంచి ఫిబ్రవరి 27వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో కుమురం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు తదితరుల స్వాతంత్ర్య సమరయోధుల వీరోచిత పోరాటల గురించి నేటి తరానికి ఈ ఛాయాచిత్రాలు క్లుప్తంగా వివరిస్తాయని వివరించారు. పాస్ పోర్ట్ ప్రాంతీయ కార్యాలయం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో సుమారు 42 ఛాయాచిత్రాలను ప్రదర్శన కు ఉంచారు.

కార్యక్రమంలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం డిప్యూటీ పాస్ పోర్ట్ అధికారి ఇందు భూషణ్ లెంకా, పత్రికా సమాచార కార్యాలయం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఎస్. రవీంద్ర, ఆర్ఒబీ డైరెక్టర్ శృతిపాటిల్, ఆర్ఒబీ అసిస్టెంట్ డైరెక్టర్ ఐ. హరిబాబు, ఆర్ఒబీ అసిస్టెంట్ డైరెక్టర్ పి. భారతలక్ష్మి, ఎగ్జిబిషన్ అసిస్టెంట్ (ఇఐ) అర్థ శ్రీనివాస్, ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథం కొరకు రూ. 50,116 విరాళం

**కొడిమ్యాల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం సభ్యులు వైకుంఠ రథం కొనుగోలు కొరకు తమ వంతు సహాయంగా తల్లి మంచాల భూధమ్మ ఇద్దరు కుమారులు మంచాల ప్రసాద్ మంచాల రవీందర్ తండ్రి కీ.శే. మంచాల శంకరయ్య



జ్ఞాపకార్థం విరాళంగా 50,116/- రూపాయలను మంచాల శంకరయ్య ఇంటి దగ్గర సంఘ సభ్యుల ఆధ్వర్యంలో అధ్యక్షులు చెన్న దేవేందర్ కు అందజేయడం జరిగింది. వైకుంఠ రథం కొనుగోలుకు ఆర్థిక సాయం అందించిన మంచాల భూదమ్మ కుమారులు మంచాల ప్రసాద్- విశాల %d% మంచాల రవీందర్ - సునీత కుటుంబాలకు సంఘం అధ్యక్షులు వైకుంఠ రథం గురించి వివరంగా విషయం తెలిపగానే వారు స్పందించినందుకు పద్మశాలి సేవా సంఘం కుల భాంధవుల తరపున అధ్యక్షులు చెన్న దేవేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు చెన్న దేవేందర్, కార్యదర్శి కట్టేకొల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి గాలిపెల్లి రాజు, ట్రస్టు అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, యువజన సంఘము ఉపాధ్యక్షులు కొండ అనిల్, కార్యవర్గ సభ్యులు సామల శేఖర్, మంచాల భూమేష్, గాలిపెల్లి భూమయ్య, కొండ సత్యనారాయణ, దుంపేటి సాగర్, మంచాల అనిల్, గుంటుక సాగర్, మంచాల రమేష్, వేముల మనోజ్, సభ్యులు కుల బాంధవులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

### ఎమ్మెల్యే చెన్నమనేని

**కథలాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. సోమవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భూషణ్ రావు పేటలో రైతు వేదిక ప్రారంభోత్సవం, భూషణ్ రావుపేట గ్రామం నుండి పెద్ద గుండు రోడ్, ఊట్ పెల్లి ఆత్మకూరు మధ్య రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. తెలంగాణ రైతుల అభ్యున్నతికోసం సీఎం కేసీఆర్ ఎంతగానో శ్రమి స్తున్నారన్నారని టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నా రన్నారని పేర్కొన్నారు. కథలాపూర్లో నిర్మించిన రైతు వేదికను ప్రారంభించి ప్రభుత్వంచే మంజూరు అయిన కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ది దారులకు పంపిణీ చేశారు. అనంతరం బొమ్మెన గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంట జెడ్పీ టీసీ నాగం భూమయ్య, ఎంపిపి రేవతి గణేశ్, వైస్ ఎంపిపి కిరణ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ నాంపెల్లి లింబాద్రి, మండల



అధ్యక్షుడు గడీల గంగ ప్రసాద్, కో- ఆప్షన్ రఫీ, సర్పంచ్లు కూన సులోచన శ్రీనివాస్, గజ్జెల స్వామి, కంటే నీరజ సత్యనారాయణ, లావణ్య తిరుపతి రెడ్డిలు, టీఆరెఎస్ మండల శాఖ, గ్రామ శాఖల నాయకులు, టీఆరెఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న పల్స్ పోలియో కార్యక్రమం

**జనగామ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** ఈనెల 27న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా



కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పల్స్ పోలియో నిర్వహణ కై ముందస్తుగా జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 0-5 సంవత్సరంల లోపు చిన్నారులు 47888 మందిలో వలస వచ్చిన వారు 410 మంది ఉన్నారని, వీరందరికి పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఒక్కొక్క పోలియో చుక్కల కేంద్రంలో 4 గురి సిబ్బంది చొప్పున 1144 మందిని నియమించామని, జిల్లాలో 286 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపారు. అంతేకాకుండా 13 మొబైల్ బృందాలు పర్యటిస్తాయని, స్టేషన్ ఘన్పూర్ రైల్వే స్టేషన్ లో 2, బస్టాండ్ ఒకటి, రఘునాథపల్లి రైల్వే స్టేషన్ ఒకటి ఏర్పాటు చేయగా మరొకటి బస్టాండ్ లోను, జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ లో 2, బస్టాండ్ లో ఒకటి పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అధికారులందరు సమన్వయంతో పనిచేస్తూ 100 శాతం విజయవంతం చేయాలన్నారు.

ఈ టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా వైద్యాధికారి మహేందర్, జిల్లా పంచాయతీ అధికారి రంగా చారి, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిణి జయంతి, మున్సిపాలిటీ మేనేజర్ రాములు డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ మండలంలోని మోడల్ స్కూల్లో చదువుకుని ఎంబీబీఎస్ సీట్లు సాధించిన ఇద్దరు విద్యార్థులను అభినందించిన ఎస్ఐ నవీన్ కుమార్, గ్రామస్తులు



## ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు ప్రమాణ స్వీకారం

**కరీంనగర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన భాను ప్రసాదరావు ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు. శాసన మండలిలో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో ప్రొటెం ఛైర్మన్ జాఫ్రీ భాను ప్రసాద్ రావుతో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రులు ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, మహమ్మద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు.

## మంత్రిచే పౌర సరఫరాల సంస్థ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

**కరీంనగర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఉద్యోగుల సంఘం రూపొందించిన 2022 డైరీని ఈ రోజు హైదరాబాద్లోని మంత్రుల గృహ సముదాయంలో ఆవిష్కరించారు రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, సివిల్ సప్లైస్ ఉద్యోగులు ప్రభుత్వానికి మద్దతుగా విశేష



సేవలందిస్తున్నారని వారిని అభినందించారు మంత్రి గంగుల. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం ప్రెసిడెంట్ ఎం.గోపిక్రుష్ణ, నేతలు ఎస్. రాఘవేంద్ర, రవి నాయక్, రీణ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఎన్నిక

**హుజూరాబాద్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణం లోని బిఎస్ఆర్ గార్డెన్ లో టియూడబల్యూజే (ఐజేయూ) అనుబంధంగా హుజూరాబాద్ నియోజక వర్గ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కో కన్వీనర్ రవీందర్ సభ్యులు సతీష్తో పాటు ఫణి రాజు నియోజకవర్గం లోనీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొని నియోజక వర్గ ఎలక్ట్రానిక్ మీడియా



కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా సయ్యద్ మక్సుద్, కార్యదర్శిగా దూలం ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా అర్షిల్ అజీమ్, ఎడ్ల కుమార్, సహాయ కార్యదర్శులుగా సమ్మెట సతీష్, మేకల గణేష్, కార్యనిర్వాహక కార్యదర్శి మాచర్ల రాజు, ముంజల సాయి, కోశాధికారి శ్రీధర్ మరియు కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్, మాడ రవీందర్ రెడ్డి, మర్రి శ్రీనివాస్, మచ్చిక చందు, గోపాగని మహేష్, బొడ్డు శ్రీనివాస్ లు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.

## సమతా మూర్తి, సద్గురు సంత్ రవిదాస్ 645వ జయంతి శోభాయాత్ర

**జనగామ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో దళిత శక్తి ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ నుంచి విజయ ఫంక్షన్ హాల్ వరకు శోభయాత్ర సమతా మూర్తి సద్గురు సంత్ రవిదాస్ 645 వ జయంతి శోభాయాత్ర సోమవారం ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ రవిదాస్ ఆలోచనతో ఉత్తర



భారతదేశంలో వెనుకబడ్డ జాతులు ఏ విధంగా ఉన్నతీకరణ బడ్డాయో దక్షిణ భారతదేశంలో కూడా వెనుకబడ్డ జాతులు ఆయన జ్ఞానంతో ముందుకు రావాలని రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహరాజ్ ఆలోచన ఈ విధానంతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిరంజీవి మహారాజ్, కార్యదర్శి రాజు మహారాజ్, వివిధ మండల అధ్యక్షులు పరశురామ్ మహారాజ్, ప్రశాంత్ మహారాజ్.శేఖర్ మహారాజ్, కిష్టయ్య మహారాజ్, వెంకట స్వామి మహారాజ్ పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చేస్తామని అధికారుల ప్రతిజ్ఞ

**కామారెడ్డి ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కామారెడ్డి జిల్లాలో పల్స్ పోలియో వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం పల్స్ పోలియో పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై




మాట్లాడారు. అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో సర్వే చేపట్టి 0-5 లోపు పిల్లల వివరాలను సేకరించాలని సూచించారు. ఐ సి డి ఎస్, పంచాయతీ, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈనెల 27న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఫిబ్రవరి 28, మార్చి 1న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సిబ్బంది ఇంటింటికి తిరిగి 100 శాతం విజయవంతం అయ్యే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో విజయవంతం చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్, డి ఆర్ డి ఓ వెంకట మాధవరావు, ఇంచార్జ్ జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ అజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మల్లాపూర్ మండలం కనక సోమేశ్వర ఆలయం జాతర వాల్ పోస్టర్‌ని ఆవిష్కరణ చేసిన ఎస్ఐ నవీన్ కుమార్



మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలోని మసీదులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్.ఐ. నవీన్ కుమార్.

# మాతృభాష కన్నతల్లి లాంటిది

### మేకల మండి స్కూల్‌లో మాతృభాష దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** గ్లోబలైజేషన్ లో నేడు ప్రపంచమే ఓ కుగ్రామంగా మారిన వేళ ఎన్ని పర భాషలు నేర్చుకున్నప్పటికీ కన్నతల్లి లాంటి మన మాతృభాషను మరవకూడదని, మాతృభాష కన్నా తీయనిది మరేది ఉండదని కార్పొరేటర్ కుర్మ హేమలత అన్నారు. సోమవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా బన్సీలాల్ పేట డివిజన్ మేకల మండి ప్రభుత్వ ఇంగ్లీష్ డిజిటల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. స్కూల్




లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా స్టూడెంట్స్‌కు వ్యాసరచన, పఠన, ఉపన్యాస పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో సురేశ్, హెడ్మాస్టర్ మల్లికార్జున్ రెడ్డి, టీ.ఆర్. ఎస్. మాజీ ప్రెసిడెంట్ కుర్మ లక్ష్మీపతి, టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ హాల్ కిరాయి టెండర్‌లో పారదర్శకత లేదు : కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

జగిత్యాల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు): పట్టణంలోని టౌన్ హాల్ ను కిరాయికి ఇచ్చే



టెండర్లలో పారదర్శకత లోపించిందని, మున్సిపల్ కు ఆదాయం పెరిగే విధంగా ఆన్ లైన్ టెండర్లు నిర్వహించాలని 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ కలెక్టర్ ను కోరారు. గతంలోఅధికారులు సరియైన నిబందనలు పాటించలేదనే టెండర్లు రద్దు చేశారు. మళ్ళీ కొంతమందికే మేలు చేకూరేలా వ్యవహరిస్తున్నారని, అలా కాకుండా మున్సిపాల్ కు ఆర్థికంగా లాభం చేకూరే విధంగా, ప్రతి సంవత్సరం కిరాయ పెంచుకొనే విధంగా నిబంధనలు సవరించి, టెండర్లు నిర్వహించాలని, ఎక్కువ మందికి టెండర్లలో పాల్గొనే అవకాశం కలిగేలా చూడాలని ఆమె కోరారు.

## క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాగాల

**చిల్పూర్ పిబ్రవరి 21 (ప్రజామంటలు):** మండలంలోని మాల్కాపూర్ గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (మంతెన నారాయణ రెడ్డి ట్రస్ట్) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలు ముగింపు కార్యక్రమాలలో హాజరైన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ & టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి క్రీడలో విజయం సాధించిన కాజీపేట క్రీడాకారులకు (మొదటి బహుమతి) మరియు మాల్కాపూర్ క్రీడాకారులకు (రెండవ బహుమతి) ప్రదానం చేశారు. సంపత్



రెడ్డి మాట్లాడుతూ.... క్రీడలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెలి కృష్ణ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు చాగల్ సర్పంచ్ సారంగపాణి, ఎస్ఐ రమేష్ నాయక్, వెంకటాద్రి పేట ఎంపిటిసి కుమార్, సర్పంచ్ కొంగరి రవి, ఉపసర్పంచ్ వంశీ, మండల నాయకులు రంగు రవి, ఎడ్ల రాజేష్, మంతెన రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు మాధవ రెడ్డి గారు మరియు, క్రిడకారులు, గ్రామస్తులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత వైద్యులు డా. రాజారెడ్డికి నివాళులు

**ధర్మపురి ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజరెడ్డి మృతి చెందిన సందర్భంగా సోమవారం పలువురు ఘనంగా నివాళు లు అర్పించారు. రాజరెడ్డి గృహానికి వెళ్ళిన పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జగిత్యాల జిల్లా తెరాస అధ్యక్షుడు, కోరుట్ల



ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎలగందుల రమణ, రాజన్న సిరిసిల్ల తెరాస అధ్యక్షుడు తోట ఆగన్న, జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ రావు, న్యాయ వాదులు జనార్ధన్ రెడ్డి, బండ భాస్కర్, బెత్తపు లక్ష్మణ్, సంత కిషన్ రెడ్డి, వైద్యులు డాక్టర్ నరహరి, భారతి, వేణుగోపాల్ రెడ్డి, వేముల వాడ దేవస్థానం మాజీ ఈఓ రాజేశ్వర్, జగిత్యాల జిల్లా ప్రైవేటు విద్యా సంస్థల అసోసియేష్ బాధ్యులు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. డాక్టర్ రాజరెడ్డి సేవలను కొనియాడారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ జయంతి, క్యాలెండర్ ఆవిష్కరించిన జనగామ జిల్లా కలెక్టర్ శివ రామలింగయ్య, తెలంగాణ వికలాంగుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మేకల సమ్మయ్య, రాష్ట్ర అధ్యక్షురాలు బొట్ల సుమతి








## ప్రభుత్వ జడ్.పి. హైస్కూల్, సుద్దపల్లిలో "అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం"

**పెగడపల్లి ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లి గ్రామం లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ లో "అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో పుస్తక ప్రదర్శన, తెలుగు పండుగల విశిష్టత తో పాటు తెలుగు తల్లి, తెలంగాణ తల్లి, సరస్వతీ మాత ల వేషధారణ లను ప్రదర్శించారు. పాఠశాల లోని తెలుగు పండితులు కస్తూరి వేణు గోపాల్ ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాన్ని నిర్వహించగా, వారిని మరియు పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రశంసించారు.



## కీ.శే. సిరిపురం యాదయ్య 12వ వర్ధంతి

**కొడిమ్యాల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో ని పద్మశాలి సేవా సంఘం ఆధ్యక్షుడు చెన్న దేవేందర్ అధ్వర్యంలో ఆదివారం రోజున సంఘం



బవనంలో సిరిపురం యాదయ్య 12వ వర్ధంతి సందర్భంగా ఫోటోకు పూల మాల వేసి సభ్యులందరూ పుష్పాలను సమర్పించి ఆ నాటి సంఘటనలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో చెరిగిపోని ముద్ర వేసాడు. అలాంటి మహనీయుడి వర్ధంతి సందర్భంగా సంఘం సభ్యులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు చెన్న దేవేందర్ కార్యదర్శి కట్టేకొల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి గాలిపెల్లి రాజు, గౌరవ అధ్యక్షులు వడ్లకొండ హన్మండ్లు.న్యాయ కమిటీ అధ్యక్షులు అంకం జనార్ధన్, ఉపాధ్యక్షుడు గుర్రం ధర్మయ్య, ట్రస్టు అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, ఎల్లం పరమేశ్వర్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు అంకం దశరథం, కార్యవర్గ సభ్యులు కోమాకుల రాజేశం, మార్గం ఆశాలు, యువజన సంఘం అధ్యక్షుడు భోగ రాకేష్, కోశాధికారి అంకం మహేందర్, కొండ నాగరాజు, గాలిపెల్లి భూమయ్య, మంచాల భూమేష్, దూరం రవి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పీ.పీ. ఆధ్వర్యంలో ఆశావర్కర్లకు స్మార్ట్ ఫోన్‌ల పంపిణీ

**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ ఫోన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.పీ.పీ. పిల్లి



శ్రీలత మహేష్ హాజరై జడ్పిటిసి పిట్టల కర్ణ రవీందర్ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజుతో కలిసి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ.... ఆశ వర్కర్లు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అని, వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి జీతాలు పెంచడంతోపాటు స్మార్ట్ ఫోన్ లు అందిస్తుందని తద్వారా వారికి మరింత బాధ్యత పెరుగుతుందని, ప్రతి ఎంట్రీ త్వరగా పూర్తి చేయడానికి వీలు కలుగుతుందని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాత్ర ర్యాలీలో పాల్గొన్న బడికే ఇందిర

**జనగామ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ శక్తి యాత్రలో భాగంగా 125 రోజులు గడిచిన సందర్భంగా ప్రియాంక గాంధీ పిలుపుమేరకు తెలంగాణ మహిళా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ



అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మల్లు రవి పాల్గొని శక్తి యాత్ర ను విజయవంతం చేశారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర కురుమ వారితో పాటు రఘునాథపల్లి మండల అధ్యక్షురాలు పేర్ని ఉష రవి కురుమ, జనగాం మండల అధ్యక్షురాలు కాముని జయ, చిల్పూర్ మండల అధ్యక్షురాలు గాజుల రజిని, స్టేషన్ ఘన్‌పూర్ మండల అధ్యక్షురాలు చింత జోష్న, బచ్చన్నపేట మండల అధ్యక్షురాలు వేణు వందన, తరిగొప్పుల మండల అధ్యక్షురాలు నాగపురి పద్మ, కాంగ్రెస్ జిల్లా నాయకులు బడికి కృష్ణ స్వామి, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొనారు.

## జవహార్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రం లోని జవహర్ విద్యా మందిర్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని



ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు కవితలు, పాటలు, గేయాలు, పద్యాలు, గొల్లసుద్దులు, పిట్టల దొర వంటి అంశాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బోయినపల్లి జగన్మోహన్ రావు మాట్లాడుతూ.... మాతృ భాష తల్లి లాంటిదని, కాబట్టి మాతృభాషను ప్రేమించాలని ఇతర భాషలను గౌరవించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు సంధ్యారాణి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాతృభాషను ఎప్పటికీ మరిచిపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, సువర్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ సముదాయం ఆవాసాలకు ఇంటి నెంబర్ కేటాయించాలి

**కరీంనగర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కరీంనగర్ మున్సిపల్ విలీన గ్రామం అల్గునూర్ వెంకటేశ్వర కాలనీ లోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం సముదా యాలకు కార్పొరేషన్ ఇంటి నెంబర్ కేటాయించాలని ఆలయ ధర్మకర్తల సమితి ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర మున్సిపల్ కమీషనర్ ను కోరారు. ఆలయ సముదాయం నివాసాలకు గ్రామపంచాయతీ ఇంటి నెంబర్ ఉన్నందున ఆల్గునూర్ గ్రామం కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడం జరిగిన ఇప్పటికీ గ్రామ పంచాయతీ ఇంటి నెంబర్ కొనసాగుతుందని కావున వెంటనే కార్పొరేషన్ వారు ఇంటి నెంబర్ కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



## శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** న్యూ బోయిగూడ లోని శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయ 15 వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం సంప్రదాయ బద్దంగా వేద మంత్రోత్సరణాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ సరస్వతీ అమ్మవారి హెూమం, శ్రీ గణపతి హెూమం, రుద్ర హెూమాలను ఆలయ పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించగా, వందలాది మంది భక్తులు హెూమం కార్యక్రమాలకు హాజరయ్యారు. అనంతరం అమ్మవారి తీర్థ, ప్రసాద వితరణ చేశారు.

కార్యక్రమంలో దేవస్థాన ధర్మాధికారి కళా వీఎస్ జనార్ధన మూర్తి, టెంపుల్ మేనేజర్ బండి శ్రీనివాస్, పండితులు హర్షస్వామి, వినయ్కుమార్, కిషోర్ శర్మ, గంగాధర్, అక్షయ్ స్వాములు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కామారెడ్డి ఫిబ్రవరి 21 ( ప్రజామంటలు):** కామారెడ్డి జిల్లా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాల వివరాలను సంబంధిత శాఖ అధికారులు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రగతి నివేదికలను సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన 35 ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, డిఆర్డిఓ వెంకట మాధవరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టుబడిన పీడీఎస్ బియ్యం

**తరిగొప్పుల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** పోలీసు ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలొని సోమ్లాతండా లో వాహనాలు తనిఖీలు చేస్తూండగా




ఈ పిడిఎస్ బియ్యం పట్టుబడినవి. అతని పేరు భుక్యా రవి, పుట్టగుడెం గ్రామము, మండలం రాజపేట, యాదాద్రి జిల్లాకు సంబంధించిన వారు. వారు వాహనం (మహేంద్ర జేటొ) నంబర్ టిఎస్ 30టి3940 ద్వారా ఈ పిడిఎస్ బియ్యం 480 కిలోలు (9 ప్లాస్టిక్ సంచులు) అంకుషాపూర్ నుండి యాదాద్రి కి తరలిస్తుండగా పట్టుకొన్నట్లు, వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## మండల స్థాయిలో 12 మంది స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపిక

**కొడిమ్యాల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం రోజున కరీంనగర్, ఆదిలాబాద్, హకీంపేట్ లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ కి 4వ తరగతి, 5 వ తరగతి విద్యార్థులు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల నుండి 35 మంది హాజరు కాగా, వారికి పోటీలు నిర్వహించి 12 మందిని ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. వీరికి జిల్లా స్థాయి లో ఎంపిక పోటీలు ఫిబ్రవరి 27న జగిత్యాల లో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, మండల పిఇటీ కన్వీనర్ రాధాకృష్ణ వేణి, జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన పిటి లు విద్యాసాగర్, బీరయ్య,



అనూప్ రెడ్డి, గంగసాగర్, రమేష్, మల్లయ్య, విశ్వప్రసాద్, గంగ జల, బాబా లక్ష్మి, పద్మ, సంద్రాళ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సింగపూర్ గ్రామములో రహదారి పక్కన మిషన్ భగీరథ పైపులు పగిలి వృధాగా పోతున్న తాగునీరు. రాకపోకలకు అంతరాయం కలుగుతున్నా పట్టించుకోని అధికారులు

# పర్యవేక్షణ కరువై....

### వృథాగా మిషన్ భగీరథ నీరు - పనుల్లో నాణ్యతా లోపం...

**కోరుట్ల టౌన్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. రూ. కోట్లతో పనులు చేపట్టి ఇంటింటికీ నీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇలా ఇళ్ల మధ్యలోనే నీరుగారుతోంది. పట్టణంలోని 22 వార్డ్ బాలాజీ రోడ్ లో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ అయిన అధికారులు పట్టించుకోవడం లేదని కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మిషన్ భగీరథ నీటి కోసం గుంతలు తవ్వి మిషన్ భగీరథ పైప్ లైన్లు వేసి కనెక్షన్లు ఇచ్చారు. తవ్విన పైప్ లైన్ గుంతల నుండి నీరు లీకేజీ అవడంతో నీరు వృథాగా పోతుంది. మిషన్ భగరీథ పనుల్లో నాణ్యత లోపం వల్ల లీకేజీల పర్వం జోరందుకుంటుందన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. వార్డులో తరచు మిషన్ భగరీథ పైప్‌ల లీకేజీలతో



ప్రజలకు ఇబ్బందులతో పాటు ఎంతో విలువైన నీరు వట్టి పోతున్నదన్న విషయాన్ని స్థానిక కౌన్సిలర్ సైతం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే దిక్కుమొక్కులేకుండా పోతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు పట్టించుకోని చర్యలు చేపట్టాలని కౌన్సిలర్, వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

## పేదలకు ఆహార పాకెట్లు పంపిణీ

**కరీంనగర్ ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ తండ్రి దొగ్గలి పోచయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థానిక మార్కెట్



రోడ్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న నిరుపేదలకు ఆయన పేరు మీద 50 మందికి ఆహార ప్యాకెట్లు పంచడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం 50 నుంచి 100 మందికి పైగా ఆహార ప్యాకెట్ లు పంచి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిల్కురి సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత

### నా నడకకు సొలుపేలా?

నా దారిలో మీరు నిప్పులు చిమ్ముతేనేం..
అడుగడుగునా ముండ్లు నాటితేనేం..
అవమానపు బాణాలు గుండెలో దించుతేనేం...
రుధిరం సెలయేరై పారితేనేం..
వెటకారాలు, నిందలు ఈ గుండెను చీల్చుతేనేం...
హేళనలు ఫిరంగులై పేలితేనేం..

రక్తపు మడుగులోనూ ఈత కొట్టనా...
నా కన్నీటి ధారతో నిప్పులనే ఆర్పనా..
నా గుండె చప్పుడుకు మీ ఫిరంగులే బెదిరిపోవా..
ఈ వేదనకు అవమానాలే అలసిపోవా..
రంపాలతో కకావికలమైన ఈ హృదయం ముందు కాలికి తాకే ముండ్లెంత...

మీ కుట్రలకు అలుపు లేకుంటే..
నా నడకకు సొలుపేలా?

– రచన
శ్రీకాంత్ గౌడ్ బొమ్మగాని
జనగామ



ఇందుర్తి గ్రామము లో విద్యుత్ బిల్లు చిట్టి లతో గ్రామస్తులు



విద్యుత్ అధికారులు AE తో మాట్లాడుతున్న నవాబుపేట్ గ్రామ ప్రజలు

# కరెంట్ బాదుడు

**నడ్డి విరుస్తున్న డెవలప్మెంట్ చార్జీలు**

**లబోదిబోమంటున్న వినియోగదారులు**

**సామాన్యుడి పెనుభారం**

**చిగురుమామిడి ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** కరెంట్ బిల్లులో డెవలప్ మెంట్ కింద వేస్తున్న ఛార్జీలతో వినియోగదారుల గుండె ఝుల్లుమంటోంది. వందల్లో వచ్చే బిల్లు ఒక్కసారిగా వేల రూపాయల్లో రావడంతో కరెంట్ ఆఫీసుకు క్యూ కడుతున్నారు. ఒక కిలో వాట్ రెండు కిలో వాట్ ల వినియోగంపై అవగాహన కల్పించకపోగా... గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇంతింత బిల్లులు వచ్చిన దాఖలాలు లేవు. దీంతో అధికారుల తీరుతో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు డెవలప్ మెంట్ చార్జీలు చెల్లింపు విషయంలో కిరాయిదారులకు, ఇంటి యజమానులకు గొడవలు జరుగుతున్నాయి. ఒక్కో ఇంటికి సగటు 3000రూపాయల వరకు కరెంట్ బిల్లు వచ్చింది. ప్రభుత్వం దొడ్డిదారిన అదనపు బిల్లుల వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**మధ్యతరగతికి 'కరెంట్' షాక్**

విద్యుత్ వినియోగంతో సంబంధం లేకుండా రకరకాల వడ్డనలతో విద్యుత్ సంస్థలు ప్రజలను పిండేస్తున్నాయి. ఫలితంగా బిల్లులు ముట్టుకుంటేనే షాక్ కొడుతున్నాయి డెవలప్మెంట్ పేరుతో ఈనెలలో వేసిన అదనపు మొత్తం బిల్లులతో కళ్ళు బైర్లు కమ్మాయి. ఇప్పటిదాకా సామాన్యుడికి రూ.300 లు వచ్చిన కరెంట్ బిల్లు ఈసారి రూ. 3,000, 4,000 వేలు రావడం ఏమిటా! అని విద్యుత్ కార్యాలయాల చుట్టూ పరుగులు తీస్తున్నారు. అదనపు చార్జీలు రూ.వేలల్లో ఉండటంతో అదనపు భారంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా కరోనాతో అన్ని రంగాలు కుదేలై ఆదాయం తగ్గిపోయిన తరుణంలో విద్యుత్ చార్జీల భారం మరిన్ని ఇబ్బందులుకు గురిచేస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గుండె గుబిల్లు..**

మీటర్ తీసుకునే సమయంలో సూచించిన కిలోవాట్ల కంటే అధికంగా విద్యుత్ వినియోగించిన వారిపై చార్జీల మోత మోగుతోంది. వందల్లో వచ్చే బిల్లులు వేలల్లో వస్తోంది. జిల్లాలో గృహ, వాణిజ్య, తదితర కలిపి మొత్తం 3,39,294 కనెక్షన్లున్నాయి. అయితే గృహాలు, వాణిజ్య సముదాయాలకు సంబంధించి డెవలప్మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్లు.. అధికంగా విద్యుత్ వాడుకున్న నెలవారీ బిల్లులతో కలిపి రావటంతో వినియోగదారుల గుండెలు గుభేల్ మంటున్నాయి. సోమవారం రోజున నవాబు పేట గ్రామంలో AE విద్యుత్ అధికారులను గ్రామ ప్రజా ప్రతినిధి పిలిపించి డెవలప్మెంట్ చార్జీల పేరిట బిల్లులపై ప్రజలు ప్రశ్నించారు అనంతరం కొందరు ఇళ్లను బిల్లులు వచ్చిన వారి ఇళ్లలో చెక్ చేస్తే నిరుపేదల ఇండ్లలో అలాంటి మీ టరుపై లోడు లేదని తేటతెల్లం కావడం విశేషం కావున గ్రామస్తులు ఎవరు కూడా బిల్లు కట్టని నిర్ణయించుకున్నారు ఇప్పటికైనా మండలంలో 17 గ్రామాల్లోని ఇళ్లను చెక్ చేసి ఓవర్లోడ్ ఉన్న వారికే బిల్లులు వేయాలని నిరుపేదలను రక్షించాలని పలువురు కోరుతున్నారు

**సామాన్యుడి పై పెనుభారం**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి: దాసరి ప్రవీణ్ కుమార్ నేత**

కరెంట్ బిల్లుల భారంతో ఇప్పటికే అల్లాడిపోతున్న వినియోగదారులకు ప్రభుత్వం అడిషనల్ ఎనర్జీ పేరిట అదనపు చార్జీలు వసూలు చేస్తోంది. గత మూడు నెలలుగా డెవలప్మెంట్, ఇతర చార్జీల పేరిట సామాన్యులపై భారం మోపుతోంది. మూడు నుంచి నాలుగింతలు పెరిగిన బిల్లులను చూసి సామాన్యులు కంగుతింటున్నారు. అసలే కరోనా తో అవస్థలు పడి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న తరుణంలో గుట్టుచప్పుడు కాకుండా విద్యుత్ సంస్థలు పిండేసిన అదనపు చార్జీలతో చుక్కలు చూపిస్తున్న కరెంట్ బిల్లులతో సామాన్యులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎనర్జీ చార్జెస్, సెక్యూరిటీ డిపాజిట్, డెవలప్మెంట్ చార్జీలతో పాటు ఇతర చార్జీలను వెంటనే రద్దు చేసి సామాన్య మధ్యతరగతి ప్రజలతో పాటు వినియోగదారుల భారం తగ్గించాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.. చిన్న చిన్న దుకాణాలకు సైతం డెవలప్మెంట్ చార్జీల బాదుడు... ఇంట్లో ఉండేది ఇద్దరమే ....

**నెల కరెంటు బిల్లు రూ.2,500**

**గ్రామ యువకుడు సంతోష్ దీన గాథ**

మా చిన్న ఇంట్లో ఉండేది ఇద్దరమే. నెల కరెంటు బిల్లు మాత్రం 25 వందల వచ్చింది. ప్రతి నెల రెండు వందల రూపాయలు లోపు వచ్చేది. ఈ నెల మాత్రం డెవలప్మెంట్ చార్జీల పేరిట 25 వందల వచ్చి ఉన్నది. ఇదేమిటి అని కరెంటు వాళ్ళు ప్రశ్నిస్తే డెవలప్మెంట్ చార్జీల పేరు చెబుతున్నారు. షాపులో సైతం కమర్షియల్ అనే సెకండ్ కేటగిరి మీటర్లు ఉన్న సైతం భారీగా బిల్లు రావడం విశేషం నిరుపేదల రెక్కాడితే డొక్కాడని అటు ఇంట్లో, ఇటు షాపులో వారికి పెనుభారంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని పేద వారిని ఆదుకోవాలని కోరుతూ ఇందుర్తి బిజెపి పక్షాన బిజెపి నాయకులు కూన సంతోష్ డిమాండ్ చేస్తున్నారు.

## హిందీలోనూ కలెక్షన్లు సృష్టించిన పుష్ప



ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ హీరోగా క్రియేటీవ్ జీనియస్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పుష్ప'. మైత్రీ సంస్థ నిర్మించిన ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. గతేడాది డిసెంబర్ 17న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామిని సృష్టించింది. ముఖ్యంగా హిందీలో కనీస స్థాయిలో ప్రమోషన్స్ చేయకపోయినా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. పోటీగా '83', 'స్పైడర్‌మ్యాన్ నో వే హోమ్' వంటి సినిమాలు పుష్ప ధాటికి వాటి కలెక్షన్స్ దారుణంగా పడిపోయాయి. మొదట ఈ చిత్రానికి మిక్స్ రివ్యూస్ వచ్చిన బన్నీ తన యాక్టింగ్‌తో మళ్లీ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించాడు.

తాజాగా ఈ చిత్రానికి మరో అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ సినిమాలో అత్యున్నత పురస్కారం అయిన 'దాదా సాహేబ్ ఫాల్కే అవార్డు'ను పుష్ప సినిమా గెలుచుకుంది. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2022 అవార్డ్స్‌లో ఉత్తమ చిత్రంగా పుష్ప నిలిచింది. ఈ అవార్డ్ రావడంపై చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేసారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరెక్కిక్కిన ఈ చిత్రం సెకండ్ పార్ట్ పుష్ప–2 ను ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రరంభించింది. ఈ ఏడాది ద్వితీయార్థంలో పుష్ప సెకండ్ పార్ట్‌ను విడుదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

**డిజె టిల్లూ విజయంతో**

## సిద్ధూలో ఆనందం


ఎలాంటి సపోర్ట్ లేకుండా సినిమా రంగంలోకి వచ్చి తన సినిమాకు తనే కథ రాసుకుని టాలీవుడ్ మొత్తాన్ని తన వైపు చూసేలా చేసుకున్న నటుడు సిద్ధూ జొన్నలగడ్డ. మొదట్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా పనిచేసి గుంటూర్ టాకీస్ కథ రాసి అందులో నటించి మంచి విజయాన్ని అందుకున్నాడు. కాని సిద్ధూ జొన్నలగడ్డకు కావలిసినంత ఫేమ్ రాలేదు. లాక్‌డౌన్ సమయంలో కృష్ణ ఆండ్ ఇజ్ లీల సినిమాతో ఓటీటీ ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. సిద్ధూ ప్రస్తుతం డిజే టిల్లు సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు. విమల్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మించాడు. ఫిబ్రవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామిని సృష్టిస్తుంది. ఈ చిత్రం విడుదలైన మూడు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్‌ను కంప్లీట్ చేసుకుంది. అన్ని ఏరియాల డిస్ట్రిబ్యూటర్లు ఇప్పటికే లాభాల బాట పట్టారు. తాజాగా ఈ చిత్రం జాం బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల జోరు చూపిస్తుంది. 2022లో మొదటి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. 70 లక్షల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఈ చిత్రం ఇప్పటివరకు 3 కోట్ల 72లక్షల పైగా కలెక్షన్లను సాధించి ట్రిపుల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రం రెండు



తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 4.5 కోట్లకు పైగా ప్రాఫిట్స్‌ను సాధించింది. ఇందులో సిద్ధూకు జోడిగా నేహాశెట్టి హీరోయిన్‌గా నటించింది.

## మహేశ్ చిత్రంలో శోభన ప్రత్యేక పాత్ర

మహేశ్ తదుపరి చిత్రం ఇటీవల పూజా కార్యక్రమాలతో లాంఛ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకి త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తుండడంతో సినిమాపై అంచనాలు మామూలుగా లేవు. గతంలో ఈ ఇద్దరి కలయికలో వచ్చిన 'అతడు, ఖలేజా' చిత్రాలు ఏ స్థాయిలో సక్సెస్ అయ్యాయో తెలిసిందే. మళ్లీ పదకొండేళ్ళ తర్వాత మహేశ్ అండ్ త్రివిక్రమ్ కాంబో మూవీ రానుండడంతో ఆసక్తి మొదలైంది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ తనకు ట్రేడ్ మార్క్ ఫ్యామిలీ స్జబెక్ట్‌నే రాసుకున్నారట. త్రివిక్రమ్ ఎర్లియర్ మూవీ 'అల వైకుంఠపురములో' తరహాలో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ గానే చిత్రం తెరకెక్కనుందని సమాచారం. అయితే ఈ మూవీ కోసం త్రివిక్రమ్ ఓ సెంటిమెంట్‌ను కంటిన్యూ చేస్తున్నాడని సమాచారం. ఈ సినిమాలో కూడా ఓ సీనియర్ హీరోయిన్ ప్రధాన పాత్ర పోషించనుందట. త్రివిక్రమ్ గత చిత్రాల్లో సీనియర్ హీరోయిన్స్.. స్నేహ, కుష్బూ, నదియా, టటులు నటించారు. ఆయా సినిమాల్లో వారికి చాలా ప్రాధాన్యమున్న పాత్రలు ఇచ్చారు. ఇప్పుడు మహేశ్ బాబు సినిమాలో కూడా ఓ సీనియర్ హీరోయిన్ కీలక పాత్ర చేయబోతున్నట్టు సమాచారం.



ఈ పాత్రను సీనియర్ హీరోయిన్ రాధ చేస్తున్నట్టు ఇదివరకు వార్తలు వినిపించాయి. అయితే తాజాగా మరో సీనియర్ హీరోయిన్ పేరు కూడా వినిపిస్తోంది. ఆమె మరెవరో కాదు.. మలయాళ కథానాయిక శోభన. గతంలో ఆమె చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ లతో కథానాయికగా నటించింది. అలాగే.. ఆమె మహేశ్ బాబు తండ్రి కృష్ణ నటించిన 'అల్లుడు దిద్దిన కాపురం, ప్రజాప్రతినిధి' చిత్రాల్లో హీరోయిన్ గా నటించి మెప్పించింది. ఇప్పుడు మహేశ్ బాబు పిన్నిగా ఈ సినిమాలో నటిస్తున్నట్టు సమాచారం. శోభన తెలుగులో ఆఖరుగా నటించిన చిత్రం మోహన్ బాబు, విష్ణు హీరోలుగా నటించిన గేమ్. ఈ సినిమా 2006లో వచ్చింది. మళ్ళీ ఇన్నాళ్ళకు ఇప్పుడు శోభన తెలుగులో నటించనుండడం విశేషంగా మారింది.

## శకుంతలగా సమంత స్టిల్స్ అదుర్స్

టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ సమంత తన కెరీర్ లోనే తొలిసారిగా నటించిన పౌరాణిక చిత్రం 'శాకుంతలం'. మహాకవి కాళిదాసు రచించిన 'అభిజ్ఞాన శాకుంతలం' ఆధారంగానూ, అలాగే గతంలో యన్టీఆర్, బి.సరోజాదేవి జంటగా నటించిన 'శకుంతల' చిత్రం ఆధారంగానూ.. దర్శకుడు గుణశేఖర్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. గుణటీమ్ వర్క్స్ బ్యానర్ పై ఆయన కుమార్తె నీలిమ గుణ అత్యంత భారీ బ్జడెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అందాల సమంత శకుంతలగా నటిస్తుండగా.. మలయాళ నటుడు దేవ్ కమల్ దుష్యంతుడు పాత్రను పోషిస్తున్నారు. అల్లు అర్జున్ కూతురు అర్హ బాల భరతుడిగా కనిపించనుంది. ఇంకా మోహన్ బాబు దూర్వాసుడిగా నటిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కాబతోంది. దానికి తగ్గట్టుగానే వివిధ భాషల్లోని నటీనటులు ఇందులో ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. మహాభారతం ఆదిపర్వంలో శకుంతల, దుష్యంతుల ప్రణయ గాథ కనిపిస్తుంది. విశ్వామిత్రుడు, మేనకల అపూర్వ సంగమం కారణంగా జన్మించిన శకుంతలను శాకుంతలం పక్షులు అక్కున చేర్చుకుంటాయి. కణ్వ మహర్షి ఆమెను సొంత కూతురిలా పెంచిపెద్ద చేస్తాడు. యుక్త వయసు రాగానే.. ఉద్యానవనంలో విహరిస్తున్న శకుంతల సౌందర్యానికి తొలిచూపులోనే ముగ్ధుడై ఆమెను గాంధర్వ వివాహం చేసుకుంటాడు దుష్యంత మహారాజు. ఆ తర్వాత ఆ ఇద్దరూ కొంతకాలం ఎడబాటుకు గురి అవుతారు. వారి ప్రేమకు గుర్తుగా భరతుడు జన్మిస్తాడు. అతడి పేరుమీదే మనదేశానికి భరత దేశమని పేరొచ్చిందని చెబుతారు. ఈ ఇతిహాస కావ్యాన్ని గుణశేఖర్ ఓ దృశ్యకావ్యంగా సెల్యులాయిడ్ పై ఆవిష్కరించారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com